1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
శుక్రవారం | జనవరి 19, 2024 | www.navatelangana.com

ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలి: ఎమ్మెల్యే



నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు నిధులు కేటాయించాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గురువారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం అందజేశారు. దేవరకొండ నియోజకవర్గంలోని సమస్యలు పరిష్కరించేందుకు నిధులు కేటాయించాలని కోరారు. అందుకు ఉపముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే బాలు నాయక్ తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

తూనికల్లో మోసానికి పాల్పడితే కఠిన చర్యలు

- ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు



నవతెలంగాణ-దేవరకొండ

తూనికలు, కొలతలలో మోసానికి పాల్పడితే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ వల్లపు శ్రీనివాసులు హెచ్చరించారు. గురువారం దేవరకొండ పట్టణంలో కూరగాయల మార్కెట్లు చికెన్ మాంసం దుకాణాలలో నల్గొండ బృందం ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీలు చేశారు. వినియోగదారులకు సరైన తూకంలో కూరగాయలు అందజేయాలన్నారు. రాళ్ల తో తూకం వేస్తే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. తక్కువ బరువుతో ఎటువంటి అమ్మ కాళ్లకు పాల్పడడం లేదని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ బృందంలో లైసెన్స్ ఓల్డర్ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

కాలు దువ్వుతున్న కమల దళాలు

- పార్లమెంట్ సీట్ కోసం బీజేపీకి పెరుగుతున్న డిమాండ్
- అధిష్టానం ఎవరి వైపు మొగ్గు చూపునో ?

నవతెలంగాణ-నల్లగొండటౌన్

తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ రాజకీయ వేడి మొదలైంది. నిన్న మొన్నటి దాక అసెంబ్లీ ఎన్నికల సందడి నెలకొనగా, తిరిగి పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో రాజకీయ వేడి రాజుకుంది. ప్రధాన పార్టీలు గెలుపు గుర్రాల వేటలో తలమునకలయ్యాయి. కేంద్రంలో మూడోసారి హ్యాట్రిక్ సాధించాలని చూస్తున్న భారతీయ జనతా పార్టీ.. నల్లగొండ జిల్లాపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. ముచ్చటగా మూడోసారి కూడా అధికారంలోకి రావడానికి ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా కేంద్రంలోని కమల దళం ప్లాన్ చేస్తోంది. ముఖ్యంగా నల్గొండ పార్లమెంటు స్థానంపై దృష్టి సారించిన బీజేపీ, ఓబీసీ జాతీయ మోర్చా అధ్యక్షుడు డాక్టర్ కే లక్ష్మణ్‌ను రంగంలోకి దింపింది. ఉమ్మడి జిల్లా నేతలతో సమీక్ష నిర్వహిస్తున్న లక్ష్మణ్, కార్యకర్తలను రానున్న పార్లమెంటు ఎన్నికలకు సంసిద్ధం చేస్తున్నారు. నల్గొండ పార్లమెంటుకు పోటీ చేయడానికి భారతీయ జనతా పార్టీలో డిమాండ్ ఎక్కువగానే ఉంది. చాల మంది ఆశావహులు పోటీ పడుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యాపేట నుంచి పోటీ చేసిన మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర్లు బలమైన అభ్యర్థి అవుతారని ఆశించారు. అయితే ఆర్థికంగా భారం మోయలేనిదంటూ ఆయన సున్నితంగా తిరస్కరించినట్లు తెలిసింది. ఇక సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టు కొండ సత్యనారాయణ కూడా బీజేపీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయడానికి సిద్ధపడుతున్నారట. ఇటీవల నల్లగొండకు వచ్చిన జాతీయ నేత డాక్టర్ లక్ష్మణ్‌కు లేఖ కూడా ఇచ్చారని సమాచారం. ఈయన ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉన్నప్పుడు సూర్యాపేటలో మున్సిపల్ చైర్మన్‌గా పనిచేసి మంచి పేరు సంపాదించారు. గతంలో బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరి తిరిగి బీజేపీలో చేరారు. పార్టీలు మారినప్పటికీ ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేని వ్యక్తిగా గుర్తింపు ఉంది. పార్టీలో కూడా అందరితో మంచి సంబంధాలను కొనసాగిస్తున్నారు. ఇక గత ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన జితేంద్ర కుమార్ ఈసారి కూడా టికెట్ రేసులో ఉన్నారు.

ఇదిలావుంటే, నల్గొండ జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది నూకల నరసింహారెడ్డి, రాష్ట్ర రైతు మోర్చా అధ్యక్షుడిగా పనిచేసిన గోలి మధుసూదన్ రెడ్డి కూడా ఎంపీగా బరిలో నిలిచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. వీరిద్దరూ విద్యార్థి దశ నుంచి పార్టీలో పనిచేస్తున్నారు. పార్టీ తోపాటు దాని అనుబంధ సంఘాలైన ఆర్ఎస్ఎస్, వీహెచ్‌పీ లాంటి సంస్థలతో సంబంధాలు ఉన్నాయి. అంతే కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉన్న నాయకులతో వీరికి అత్యంత సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నారు. గతంలో కూడా ఎంపీ, ఎమ్మెల్యేగా పోటీ చేయాలని నూకల నరసింహారెడ్డి భావించినప్పటికీ పార్టీ అవకాశం ఇవ్వలేదు. నల్లగొండ పార్లమెంటు బరి నుంచి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థిని బరిలోకి దించాలని భావిస్తే, నూకల నరసింహారెడ్డి, గోలి మధుసూదన్ రెడ్డి పేర్లను పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఎవరికి వారే తమకు టికెట్ వస్తుందన్న ధీమాను వ్యక్తం చేస్తున్నారు. అయితే వీరు ఈసారి పార్టీ ఆదేశిస్తే పోటీకి సై అంటున్నారని వినికిడి..

నాగార్జునసాగర్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ నల్గొండ జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే యోచనలో ఉండి ఆ దిశగా ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అలాగే నిడమనూరు మండలానికి చెందిన మన్నెం రంజిత్ యాదవ్.. బీజేపీ పక్షాన నల్గొండ పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో నిలిచేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికల్లో సాగర్ బీఆర్ఎస్ టికెట్ ఆశించి భంగపడిన రంజిత్ యాదవ్.. ఎన్నికలకు ముందే బీజేపీలో చేరారు. యాదవ సామాజిక వర్గానికి చెందిన రంజిత్ యాదవ్ సేవా కార్యక్రమాలతో ప్రజలకు దగ్గరయ్యారు. ఈ క్రమంలో ప్రజాప్రతినిధిగా ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో... జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పక్షాన నల్లగొండ టికెట్ కోసం ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం.

మరోవైపు నల్గొండ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్ కూడా ఎంపీ టికెట్ ఆశిస్తున్నారు. కొంత కాలంగా పార్టీ పార్లమెంటు విభాగం ఇన్‌ఛార్జ్‌గా పనిచేస్తున్నారు. 2019 ఎన్నికల సందర్భంగా కూడా ఎంపీ టికెట్ ఆశించి భంగపడ్డారు. ఈసారి ఎలాగైనా టికెట్ దక్కించుకోవాలని తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారట. నల్గొండ పార్లమెంటుకు బీజేపీ అభ్యర్థులు అరడజను మంది వరకు పోటీ పడుతున్నప్పటికీ.. ఎవరికి టికెట్ కేటాయిస్తుందో వేచి చూడాలి.

ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ పూర్తి: ఆర్డీఓ

నవతెలంగాణ-మిర్యాలగూడ



ప్రజా పాలన వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్ పూర్తి చేసినట్లు ఆర్డిఓ బి చెన్నయ్య తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజవర్గంలో 93,740 దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. మిర్యాలగూడ పట్టణంలో 30,885, మిర్యాలగూడ రూరల్‌లో 23,378, వేములపల్లిలో 9,455 మాడుగులపల్లిలో 6,915, దామరచర్లలో 16,822, అడవిదేవులపల్లిలో 6,285 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. మొత్తం దరఖాస్తులను ఆన్లైన్ పూర్తి చేసినట్లు చెప్పారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల దృశ్య ఓటరు జాబితా సవరణ చేపట్టినట్లు ఈనెల 20, 21 తేదీలలో ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద బిఎల్వోలు అందుబాటులో ఉంటారని తెలిపారు. పట్టభద్రుల ఓటరు నమోదు కోసం ఇప్పటివరకు మిర్యాలగూడ డివిజన్లో 10 మండలాల్లో 2,517 దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. ఇందులో అడవిదేవులపల్లిలో 76, మాడుగుల పల్లి లో 134, వేములపల్లిలో 139, త్రిపురారంలో 191, తిరుమలగిరి సాగర్లో 198, దామరచర్లలో 213, నిడమనూరు లో 213, పెద్దావురంలో 255, అనుములలో 273, మిర్యాలగూడలో 845 దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు గతంలో ఓటు హక్కు కలిగిన వారు కూడా తిరిగి నమోదు చేసుకోవాలన్నారు.



మహిళల రక్షణలో అగ్రగామి సంఘం ఐద్వా

నవతెలంగాణ-నల్లగొండటౌన్

ప్రతినిత్యం మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు చేయడంలో దేశంలోనే అగ్రగామిగా ఉన్న సంఘం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం అని, అందులో సభ్యులుగా చేరాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి పిలుపునిచ్చారు. గురువారం నల్లగొండ మండలం చందనపల్లి గ్రామంలో సంఘం సభ్యత్వం మహిళల నుండి చేర్పించారు. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ మహిళలు అనేక సంవత్సరాలుగా తమ సమస్యలపై పోరాడుతున్నారని అన్నారు. చట్టసభలలో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదింప చేసినప్పటికీ అమలులో జాప్యం చేయడం బాధాకరమన్నారు. నల్లగొండ జిల్లాలో విచ్చలవిడిగా నిర్వహిస్తున్న బెల్టు షాపులను ఎత్తివేయాలని బెల్టు షాపులు ఎత్తివేసే వరకు ఐద్వా పోరాటాలు ఉధృతం చేస్తుందని అందరి అభిప్రాయాలు సలహాలు తీసుకొని కార్యక్రమం రూపొందించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రకటించినప్పటికీ అనేక గ్రామాలకు అసలు బస్సులే లేవని అన్నారు. వెంటనే ఆ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, మాజీ ఎంపిటిసి రూపొని వెంకటమ్మ, ఐద్వా మండల కార్యదర్శి తంతెనపల్లి సైదమ్మ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి దయాకర్‌పై కక్ష సాధింపు తగదు: గోలి సైదులు

నవతెలంగాణ-నల్గొండటౌన్



కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని నిలబెట్టిన అద్దంకి దయాకర్‌పై కక్ష సాదింపు చర్యలు తగదని జాతీయ మాల మహానాడు స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్‌లో జాతీయ మాల మహానాడు తెలంగాణ నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి, విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జాతీయ మాల మహానాడు అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్‌పై జరుగుతున్న కుట్ర స్వార్థపూరితమైనదన్నారు. అద్దంకి దయాకర్ కు మొండి చేయి చూపడం కాంగ్రెస్ పార్టీకి తగదు అన్నారు. దేశంలో కానీ ఇటు రాష్ట్రంలో కానీ తన సొంత నియోజకవర్గం తుంగతుర్తి టికెట్ ఆశించిన అద్దంకి దయాకర్ కు చివరి నిమిషంలో ఆ టికెటు వేరొకరికి ఇచ్చినా కూడా కాంగ్రెస్ పార్టీకి నిబద్ధతతో పని చేసి తుంగతుర్తిలో అటు రాష్ట్రంలో గెలుపు కోసం ప్రయత్నం చేసిన అద్దంకి దయాకర్ గొప్ప వ్యక్తిత్వం ఉన్న మనిషికి ఈరోజు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఖరారు చేసి మళ్లీ చివరి నిమిషంలో అదే మోసం చేసి మరొకరికి కట్టబెట్టడం తగిన పద్ధతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోగరి విజయకుమార్, మునుగోడు మండల అధ్యక్షులు చలి చీ మల మల యాదగిరి, సురేష్, చింతపల్లి సునీల్, అద్దంకి అవినాష్, వెంకట్ మీసాల అంజి, కొట్టపెల్లి అశోక్ ఉన్నారు.

సీఓఈ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

తెలంగాణ సాంఘిక సంక్షేమ ప్రతిభ (సిఓఈ) కళాశాలలో ప్రవేశాలకు ఈనెల 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ గురుకులాల ఆర్సిఓ హెచ్. అరుణకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024లో పదవ తరగతి చదువుతున్న బాలబాలికలు అర్హులని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాల్లో రు.2 లక్షలు, గ్రామీణ ప్రాంతాలలో 1.50 లక్షలు ఆదాయం ఉండాలని పేర్కొన్నారు. తెలుగు, ఇంగ్లీష్ మీడియం చదువుతున్న విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోచ్చని, ఈ ఏడాది ఆగస్టు31 నాటికి 17 సంవత్సరాలు మించకూడదని తెలిపారు. ఫిబ్రవరి 4వ తేదీన మొదటి స్క్రీనింగ్ పరీక్ష ఉదయం 10 గంటలకు ఆయా పరీక్ష కేంద్రాల్లో నిర్వహించబడుతుందని, దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఈనెల 25 నుంచి ఫిబ్రవరి 3 తేదీ వరకు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలని పేర్కొన్నారు.

కబడ్డీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ

- రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ చాటిన న్యూ కిడ్స్ ఉన్నత పాఠశాల విద్యార్థి

నవతెలంగాణ-పెద్దవూర



ఈ నెల 11నుంచి 14 వరకు సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో జరిగిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో న్యూ విజన్ జూనియర్ కళాశాల విద్యార్థి చింతల హనుమాన్ ఎంపిక కావడం పట్ల విద్యార్థిని గురువారం అబ్బాస్ ఏడ్యూకేషనల్ సొసైటీ ఛైర్మెన్ ఎస్‌కే అబ్బాస్ ఆ విద్యార్థిని సన్మానించి అభినందించారు. మండలంలోని తుంగతుర్తి గ్రామానికి చెందిన సత్యనారాయణ వద్ద కోచింగ్ తీసుకొని రాష్ట్ర స్థాయికు ఎంపిక కావడం పట్ల న్యూవిజన్ జూనియర్ కళాశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతల హనుమాన్ ఆదర్శంగా తీసుకోవాలని, భవిష్యత్తులో క్రీడారంగంలో అత్యుత్తమ స్థాయికి చేరుకునేందుకు కళాశాల ఎప్పుడు తోడ్పాటు అందిస్తుందని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని వారు ఆకాంక్షించారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి మండలానికి మంజూరైన మొత్తం 55 కల్యాణ లక్ష్మి చెక్కులను గురువారం వడ్డేపల్లి, స్వాములవారి లింగోటం, తుంగపహాడ్, పెద్దాపురం, మహమ్మదాపురం, నాంపల్లి, నేరెళ్లపల్లి గ్రామాలలో 23 మంది లబ్దిదారులకు నాంపల్లి ఎంపిపి ఏడుదొడ్ల శ్వేత రవీందర్ రెడ్డి, జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల సర్పంచ్ లు దండిగ అలివేలు నర్సింహ యాదవ్, ఋషిపాక లీలప్రియ నగేష్, అంగిరేకుల పాండు, తహశీల్దార్ డి. దేవాసింగ్, ఆర్ఐ దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.



క్యాలెండర్, డైరీని ఆవిష్కరించిన కంచర్ల

నవతెలంగాణ-నల్లగొండటౌన్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ క్యాలెండర్, డైరీని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి గురువారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జి.దామోదర రెడ్డి, జిల్లా అధ్యక్షుడు జి.వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జే. శ్రీశైలం, బిల్డింగ్ కమిటీ చైర్మన్ జి.నారాయణ రెడ్డి, ప్రచార కార్యదర్శి మందడి శంకర్ రెడ్డి, బి ఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్, నాయకులు సుంకరి యాదగిరి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



ఇబ్బందుల్లేకుండా రేషన్ సరుకులు అందించాలి

నవతెలంగాణ-నిడమనూరు

లబ్ధిదారులకు రేషన్ సరుకులు అందించడంలో ఇబ్బందులు లేకుండా డీలర్లు కృషి చేయాలని తహశీల్దార్ జంగాల కృష్ణయ్య ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రభుత్వ చౌక ధరల దుకాణం డీలర్స్ తో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు సమయపాలన పాటిస్తూ లబ్ధిదారులకు సరుకులను అందించాలని సూచించారు. స్టాక్ రికార్డులను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని కాటుదారులకు ఏమైనా సందేహాలు ఉంటే వాటి పరిష్కారానికి చొరవ తీసుకోవాలని పేర్కొన్నారు. కేవైసీ చేసుకొని లబ్దిదారులకు అవగాహన కల్పించి కేవైసీ పూర్తికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రషీద్ వలికి వంశీ డీలర్లు నాగేశ్వరరావు సంగమేశ్వర్ రవి వెంకటేశ్వర్లు కందుల సైదమ్మ అరుణ తదితరులు ఉన్నారు.



మహిళలపై వివక్ష, బాల్య వివాహాలను అరికట్టాలి

నవతెలంగాణ-దేవరకొండ

మహిళలపై వివక్షతను విడనాడి బాల్య వివాహాలను అరికట్టాలని సర్పంచ్ శ్రీను నాయక్ సూచించారు. గురువారం దేవరకొండ మండలంలోని మర్రిచెట్టు తండ గ్రామంలో సిడబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఆడపిల్లలపై అనేక అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి మహిళల రక్షణ, మహిళల సమస్యలు, బాల్య వివాహాలను అరికట్టి, చదువులను ప్రోత్సహించాలని, ఒంటరి మహిళలను గుర్తించి వాళ్లకు ఉపాధి కల్పించే విదంగా సిడబ్ల్యూఎస్ అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, వార్డు మెంబర్స్, అంగన్వాడీ టీచర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ హామీలను వెంటనే అమలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-చండూరు



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకుఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుబండ శ్రీశైలం అన్నారు. గురువారం చండూరు మండల పరిధిలోని నేర్మట గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ సమావేశం ఆ పార్టీ మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ గౌడ్ అధ్యక్షతనసమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలోఎన్నికల ముందు ఇచ్చిన హామీలనుఅమలు చేయకపోవడం వలనప్రజలు బిఆర్ఎస్ ను ఇంటికి పంపారని అన్నారు. చర్లగూడెం రిజర్వాయర్ లో ముంపునకు గురైన భూ నిర్వాసితులకు ఇంటికో ఉద్యోగం, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ తో పాటు పునరావాసం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రజలు దరఖాస్తు చేసుకున్నారని, దరఖాస్తు చేసుకున్న నిరుపేదలను గుర్తించి,ఇండ్లు లేని పేదలందరికీఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ఇండ్ల స్థలాలు ఉన్నవారికి ఇల్లు నిర్మించి ఇవ్వాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మునుగోడు ప్రాంత సమస్యలపై పోరాటం చేసేది కమ్యూనిస్టులేననివారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మోగుదాల వెంకటేశం, మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్, మండల కమిటీ సభ్యులు కొత్తపల్లి నరసింహ, చిట్టిమల్ల లింగయ్య, నాయకులు అంతిరెడ్డి, ఈరటి వెంకటయ్య, ఈరగట్ల స్వామి, గణేష్, బురకల అంజయ్య గుయ్యని జంగయ్య, బల్లెం స్వామి, వెంకన్న, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల సృష్టికర్త ఎన్టీఆర్

- ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి పురస్కరించుకొని గురువారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదుట గల ఎన్టీఆర్ విగ్రహానికి బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, మాజీ జడ్పీ చైర్మన్ సిడి రవికుమార్, టిడిపి రాష్ట్ర నాయకులు నెల్లూరు



మిర్యాలగూడలో..

దుర్గ ప్రసాద్ వేరువేరుగా పూలమాల లేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ఎన్టీఆర్ చేసిన సేవలను కొనియాడారు. ఎన్టీఆర్ సంక్షేమ పథకాల సృష్టికర్త అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జ్ సాధినేని శ్రీనివాసరావు, తెలుగు యువత రాష్ట్ర నాయకులు బొంగరాల మట్టయ్య తుంగపాడు మాజీ సర్పంచ్ చిలుకూరి సత్యనారాయణ, నాయకులు పాతూరి ప్రసాదరావు, ముష్వ అరుణ్ కుమార్, ముక్కాపాటీ వెంకటేశ్వరరావు, కౌన్సిలర్ గంధం రామకృష్ణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు, వి చలపతిరావు, టిడిపి పట్టణ కన్వీనర్ వడ్డే బోయిన శ్రీనివాస్, జడ రాములు యాదవ్, రాములు గౌడ్, రామలింగ యాదవ్, చల్ల వెంకన్న, మాన్య నాయక్, సైదా నాయక్, తిరందాస్ విష్ణు, పూనాటి లక్ష్మీనారాయణ, రామఅవతారం, నసీరోద్దీన్ బాబా, చిలకల వెంకన్న , ఉప్పలపాటి గోపాల కృష్ణ, నూకపంగు కాశయ్య, గంధం శ్రీనివాస్, ఐటీడీపి నాగేందర్, ఇండ్ల గణేష్, మేక అంజి, ఏచూరి అనంతరాములు, పోట్ల శంకరావు, చావ్వా వెంకటేశ్వర్లు, గర్దాస్ ప్రభాకర్, బొట్టు వెంకన్న, కూనాల కృష్ణ, సాధినేని శ్రీనివాసరావు, రమేష్, పచ్చ రమేష్, పాల్గొన్నారు.



నల్లగొండ టౌన్..

నల్గొండటౌన్:

నల్లగొండ పార్లమెంట్ అధ్యక్షులు కసిరెడ్డి శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు 28వ వర్ధంతిని గురువారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి, హైదరాబాద్ రోడ్డులో గల ఆయన



నాగార్జున సాగర్‌లో..

విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల మధుసూదన్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అధికారప్రతినిధి కూరెళ్ల విజయ్ కుమార్, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి ఆకునూరి సత్యనారాయణ, పార్లమెంట్ కార్యదర్శి సిద్ధిక్, నల్గొండ పట్టణ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, నాయకులు బక్కతోళ్ల ఇస్తారి, తేలు రవి, కంచనపల్లి క్రాంతి, భూతం వెంకటయ్య పాల్గొన్నారు.

నాగార్జునసాగర్:

ఎన్టీ రామారావు 28వ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం నందికొండ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ వీరాభిమాని విక్రమ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నందికొండ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ నాయకులు, వీరాభిమాని ఆదాసు విక్రమ్, మైలపల్లి రమణ, పగిడిమర్రి వంశీ, పోలేపల్లి కొండలు తదితరులు ఉన్నారు.

పెదవూర:

నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం తిరుమలగిరి సాగర్ మండలంలోని నాయకుని తండాలో నందమూరి తారక రామారావు ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్



దామచర్లలో..

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ పద్మశ్రీ డాక్టర్ ఎన్టీ రామారావు 28వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించి, వారి విగ్రహానికి పూలమాల వేసి, నివాళి అర్పించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నందమూరి ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు సపావత్ రంగా చౌవాన్, నరసింహ, సేవా, రమేష్, నవీన్, పాండు, రంగప్రభ, రంగసాయి, దస్రు, లింగయ్య, మోతిలాల్, నాగ, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల:

మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి వేడుకలను టీడీపీ ఆధ్వర్యంలో దామరచర్ల లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నియోజకవర్గ సీనియర్ నాయకులు జడ రాములుయాదవ్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాన్య నాయక్,షేక్ జానీ, రామిరెడ్డి, వడే బోయిన శ్రీను, గోపి,రాచకుంట్ల కోటేశ్వరరావు, టీడీపీ అభిమానులు, కార్యకర్తలు పాల్గున్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

2

సూర్యాపేట

శుక్రవారం | జనవరి 19. 2023 | www.navatelangana.com

పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండల పరిధిలోని మాచారం గ్రామానికి చెందిన గౌరబోయిన కృష్ణయ్య కుమార్తె మైత్రిక చదువులలో ప్రతిభ కనబరుస్తున్నటికీ ఆర్థిక ఇబ్బందులతో పాఠశాల ఫీజు పట్టలేని స్థితిలో ఉంది. రాజేష్ అన్న యువసేన సభ్యుల ద్వారా విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు ముదిరెడ్డి రాజేష్ రెడ్డి తనవంతుగా రూ. పదివేలు ఆర్థిక సహాయాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా రాజేష్ రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో మైత్రిక పైచదువులకు తనవంతుగా సహాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేష్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

'ఆసరా పింఛన్లు సకాలంలో పంపిణీ చేయకుంటే అసెంబ్లీని ముట్టడిస్తాం'

నవతెలంగాణ- చివ్వేంల



ఆసరా పెన్షన్లు సకాలంలో పంపిణీ చెయ్యకుంటే అసెంబ్లీని ముట్టడిస్తామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు. రాష్ట్రంలో వెంటనే ఆసరా పింఛన్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ మండలంలోని గుంపుల గ్రామంలో కండ్లకు గంతలు కట్టుకొని నల్ల బ్యాడ్జీతో నిరసన తెలిపిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ నెల18వ తేదీ వచ్చిన డిసెంబర్ నెల పింఛన్లు నేటికీ పంపిణీచేయని నూతన సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ తీరు దురదృష్టకరమని ఆసరా పింఛన్లు పంపిణీ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

19న కార్మిక, కర్షక ఐక్యత సదస్సును జయప్రదం చేయండి

- సీఐటీయూ, వ్యకాస నేతల పిలుపు

నవతెలంగాణ-సూర్యాపేట



ఈనెల 19న జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో నిర్వహించే కార్మిక, కర్షక ఐక్యత జిల్లా సదస్సును జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు లు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 1982లో సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆనాటి ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సమ్మె చేయడం జరిగిందని పేర్కొన్నారు.సమ్మె పట్ల తమిళనాడు ప్రభుత్వం క్రూరంగా వ్యవహరించి పదిమంది కార్మికులను పొట్టన పెట్టుకున్నదని విమర్శించారు. ఈ సమ్మె పోరాట స్ఫూర్తిగా ప్రతి సంవత్సరం జనవరి 19 న కార్మిక,కర్షక దినంగా పాటించాలని సంఘాలు పిలుపునిచ్చాయని అందులో భాగంగా ఈనెల 19న జిల్లా కేంద్రంలో మూడు సంఘాల ఆధ్వర్యంలో కార్మిక,కర్షక ఐక్యత జిల్లా సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. ఈ జిల్లా సదస్సుకు కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు,అధిక సంఖ్యలో హాజరై సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి వీరబోయిన రవి, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం. రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘంజిల్లా సహాయ కార్యదర్శి పులుసు సత్యం పాల్గొన్నారు.

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి

- ఎమ్మెల్యే ఉత్తమ పద్మావతి

నవతెలంగాణ-చిలుకూరు



అధికారులు ప్రజాప్రతినిధులు కలిసిమెలిసి సమన్వయంతో పనిచేసినప్పుడే మండల అభివృద్ధి ముందుకెళ్తుందని కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ పద్మావతి రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా వచ్చిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అధికారులు ప్రజాప్రతినిధులు అందించినప్పుడే అభివృద్ధి జరుగుతుందన్నారు మండల ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య మండలంలో కొన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడం వలన మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కలగడం లేదని తెలియజేస్తున్నారని ఆమె తెలిపారు ఈ విషయంపై ఎమ్మెల్యే పద్మావతి స్పందిస్తూ ప్రస్తుతం బస్సులకొరత ఉన్నందున అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించలేకపోతున్నామని వీలైనంత త్వరలో మరిన్ని బస్సులను అమల్లోకి తీసుకువచ్చి ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు కొంతమంది ఎంపీటీసీలు సర్పంచులు రానున్న వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చూడాలని తెలియజేయడంతో అధికారులు వీలైనంత త్వరగా స్పందించి రానున్న వేసవిలో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని ఆమె తెలిపారు కోదాడ నియోజకవర్గంలో డ్రగ్స్ కు తావు లేకుండా పోలీసులు పర్యవేక్షించాలన్నారు అనంతరం ప్రజాప్రతినిధు లు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని శాలవాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు వైస్ ఎంపీపీ జనపనేని జానకి కృష్ణారావు మండల తాసిల్దార్ సరిత ఎంపీడీవో ఈదయ్య ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-పాలకీడు

సూర్యాపేట జిల్లా పాలకీడు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నవ తెలంగాణ 2024 న్యూ ఇయర్ క్యాలెండర్ ని ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్ అధ్యక్షతన స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ, సమస్యలను పరిష్కరించడంలో తమ వంతు బాధ్యతను జర్నలిస్టులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోతిలాల్ నాయక్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అనంత ప్రకాష్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మట్టేష్, వైస్ ఎంపీపీ పిన్నెల్లి ఉపేందర్, ఎంపీటీసీలు దొంగరి వెంకటయ్య, మీసాల ఉపేందర్, నేరేడుచర్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తీగల శేసిరెడ్డి, ఆ పార్టీ మండల యూత్ నాయకుడు మునగాల భాస్కర్ రెడ్డి, ఎంపీడీవో వెంకటాచారి, ఎంపీవో దయాకర్, నరసింహారావు, సుబ్బు గౌడ్ తదితరులు పత్రికా యజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

పీఏసీఎస్ చైర్ పర్సన్‌కు సన్మానం

నవతెలంగాణ-నూతనకల్



మండల పీఏసీఎస్ చైర్ పర్సన్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాగం జయసుధ సుధాకర్ రెడ్డిని గురువారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో భారీ గజమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి, మండల యువజన కాంగ్రెస్ నాయకులు జటంగి గణేష్ యాదవ్, ఇరుగు కిరణ్, కొరివి గంగయ్య, బంటు బద్రి, బొల్కా సైదులు యాదవ్, ముల్కలపల్లి గణేష్, కొంగల నరేష్, మరికంటి అశోక్, మస్కపురం ప్రవీణ్, సాయి, పాల్వాయి దిలీప్, నాగయ్య, మధు గౌడ్, నకరేకంటి మధు, ఏర్పుకొండ సురేష్, రాము, మహేష్, మట్టపల్లి గంగయ్య, రాజలింగం, శ్రీకాంత్, తండు శ్రీను, మధు గౌడ్,మొరిగాల రమేష్, ఉప్పుల మహేష్, లింగాల సందీప్ పాల్గొన్నారు.

'న్యూడెమోక్రసీ నాయకులు బహిరంగ చర్చకు సిద్ధమా'

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

తమపై సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ నాయకులు గంట నాగయ్య చేసిన ఆరోపణలపై బహిరంగ చర్చకు రావాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా నాయకులు కారింగుల వెంకన్న డిమాండ్ చేశారు.గురువారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ విక్రమ్ భవన్ లో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ తాము న్యూడెమోక్రసీలో జరుగుతున్న ఒంటెద్దు పోకడలకు, అరాచకత్వాలకు వ్యతిరేకంగా పోరాడుతూ వచ్చామన్నారు. అయినా వారిలో ఎలాంటి మార్పు లేదు, పైగా వీరి వల్ల సూర్యాపేట జిల్లాలో పార్టీ ఉనికి కోల్పోయే ప్రమాదంలో పడ్డదన్నారు. అందుకే వీరి పద్ధతులను నచ్చక ప్రజాపంథా రాజకీయాలు నచ్చి తాము ప్రజాపంథా లో చేరామని తెలిపారు. తన ఆర్థిక ఆరోపణలు చేస్తూ గంట నాగయ్య బహిష్కరిస్తున్నామని పత్రిక ప్రకటన ఇవ్వడం సిగ్గుచేటన్నారు. దీనిపైన తాము బహిరంగ చర్చకు సిద్ధమన్నారు. .లేనియెడల తప్పుడు ఆరోపణలు చేసినందుకు భేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగయ్య, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా రాంజీ, సయ్యద్, విరబోయిన రమేష్,పద్మ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని కమిషనర్ కు వినతి

నవతెలంగాణ-తిరుమలగిరి



మున్సిపాలిటీలోని మాలిపురం 5వ ,6వ వార్డుల్లో నెలకొన్న సీసీరోడ్లు, డ్రెయినేజీ, మంచినీటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వంగాల డానియల్ మున్సిపాలిటీ కమిషనర్ డి. శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఆరవ వార్డు ఇంచార్జ్ చింతకాయల సుధాకర్, ఐదో వార్డ్ అధ్యక్షులు పోతరాజు ప్రవీణ్, గ్రామ శాఖ స్నేహ యువజన సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు పోతరాజు శ్రీనివాస్ , ప్రకాష్, పరుశురాం, దేవయ్య, సాయి, ఎల్లయ్య, వెంకటయ్య, సామేలు, విజయరావు, సైదులు, వెంకన్న, నాగరాజు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన

నవతెలంగాణ-తుంగతుర్తి

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడమే ప్రజాసం కల్పయాత్ర లక్ష్యమని స్థానిక సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని గానుగుబండ గ్రామంలో సంకల్పం వికసిత భారతం, వికసిత్ భారత్ సంపర్క అభియాన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వికసిత భారతం సంకల్పంతో ప్రజల అనుసంధానం దిశగా ఈ కార్యక్రమం నిరంతరం విస్తరిస్తోందన్నారు. ఇంతగా విజయవంతం కావడంపై ప్రధానమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బర్పటి కృష్ణ, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

సైదులు కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-చివ్వేంల



ఇటీవల అక్కలదేవిగూడెం గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన పుట్ట సైదులు కుటుంబ సభ్యులను గురువారం సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పరామర్శించారు. అదేవిధంగా వట్టి ఖమ్మం పహాడ్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రౌతు రాఘవరావు ఇటీవల మరణించగా కుటుంబసభ్యులను పరామర్శించిచారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, వైస్ ఎంపీపీ జూలకంటి జీవన్ రెడ్డి , మాజీ ఎంపీపీ రౌతు నరసింహ రావు , మిర్యాల గోవింద రెడ్డి, ధరావత్ బాబు నాయక్, పుట్ట గురువేందర్, అనిల్, మండవ మధు, పబ్బు సైదులు, పుట్ట వెంకటేశ్వర్లు, లోడే వెంకన్న, చంద్రయ్య,సతీష్, బి ఆర్ ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

మైనార్టీ గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

నవతెలంగాణ-తుంగతుర్తి

2024-25 విద్యాసంవత్సరానికి మండల కేంద్రంలోని మైనారిటీ పాఠశాల, జూనియర్ కళాశాలలో అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఉమ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలోని ఐదవ తరగతిలో ప్రవేశాలకు ముస్లిం,క్రిస్టియన్,మైనార్టీ విద్యార్థులతో పాటు మైనార్టీయేతర ఓసి,బిసి, ఎస్సీ,ఎస్టీలు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.అదే విధంగా జూనియర్ కళాశాలలో ఇంటర్లో ఎంఈసి,సిఇసి లలో 40 సీట్లుఉన్నవని అందులో 30 సీట్లు మైనార్టీలకు కేటాయిం చడంతోపాటు మిగతా పది సీట్లు నాన్ మైనార్టీలకు కేటాయిస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు పాఠశాల ప్రిన్సిపాల్ నెంబర్7995057969 మరియు9000515462 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

21న రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలి

నవతెలంగాణ-చింతలపాలెం

ఈ నెల 21న జరిగే జన సమితి పార్టీ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ జన సమితి పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర విభజన హామీలు అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వ వివక్షతపై రాష్ట్ర సదస్సు తెలంగాణ జన సమితి పార్టీ ఆధ్వర్యంలో జనవరి 21న హైదరాబాదులోనే మోక్షగుండ విశ్వేశ్వరయ్య భవన్ లో జరిగే సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటరెడ్డి, యువజన సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్ భిక్షం నాయక్, మహిళ సంఘం జిల్లా అధ్యక్షురాలు మేరెడ్డి లక్ష్మీ, మురళి, పార్టీ జిల్లా ఉపధ్యక్షుడు చందు నాయక్, విద్యార్థి జన సమితి జిల్లా కార్యదర్శి మురళి నాయక్, సుజాత, యువజన సమితి నాయుకులు కాటిబోయిన గోపి, సురేష్, మహేష్, గోపాల్ నరేష్, ఆకాష్ పాల్గొన్నారు.

దేవాలయ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మునగాల

మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర హనుమాన్ దేవాలయంలో గురువారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తూముల వీరస్వామి, గౌరవాధ్యక్షులుగా నల్లపాటి శ్రీనివాస్, కందిబండ సత్యనారాయణ,కొప్పుల వెంకట నర్సింహా రెడ్డి,గౌరవ సలహాదా రులుగా కాసర్ల కోటేశ్వరరావు, చింతకాయల ఉపేందర్, ఉపాధ్యక్షులు ఉప్పుల జానికిరెడ్డి,ప్రదాన కార్యదర్శి గంధం అం జయ్య,సహాయ కార్యదర్శి వేట శేఖర్, కుప్పిరెడ్డి నవీన్ రెడ్డి,కోశాధికారి మరు వాడ ఆంజనేయ శర్మ,కమిటీ సభ్యులు కొమ్ము ఈదారావు, నల్లపాటి నాగేశ్వర రావు,తాటికొండ సురేష్, చింతకాయల నాగరాజు, లేళ్ళ లింగయ్య,దాసరి వెంక న్న, శెట్టి గిరి, కొదాటి శ్రీను,సంగిశెట్టి సు ధాకర్, చలసాని మాధవరావు, అనం తుల శ్రీనులను ఎన్నుకున్నారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-పెన్‌పహాడ్



ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ధర్మాపురం గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. ఏఎస్ఐ వెంకటరత్నం తెలిపిన వివరాల ప్రకారం ధర్మాపురం గ్రామానికి చెందిన ఎడ్ల ముత్తయ్య(50) గత కొన్నేళ్లుగా గాయం నర్సిరెడ్డి గేదెలు కాయుటకు జీతం ఉన్నాడు. ప్రతిరోజు మాదిరిగానే మధ్యాహ్నం గ్రామ శివారులోని చెరువులోకి నీళ్లు తాగడానికి గేదెలు దిగగా వాటిని తోలుకొని వచ్చే ప్రయత్నంలో చెరువులో ఉన్న నాచు, చెట్లు కాళ్లకు చుట్టుకోవడంతో నీటమునిగి ఊపిరి ఆడక అక్కడిక్కడే మరణించి గురువారం రోజున శవమై తేలినట్లు, మృతుని తమ్ముడు ఎడ్ల బాలయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.



రాష్ట్ర విభజన హామీలను అమలు చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

తెలంగాణ రాష్ట్ర విభజన సమయంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను కాలయాపన లేకుండా పూర్తిస్థాయిలో వెంటనే అమలు చేయాలని జన సమితి రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి గొంగడి వెంకటరెడ్డి అన్నారు .గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం విభజన జరిగి పది సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ హామీలు అమలు కాలేదన్నారు.బీఆర్ఎస్ పార్టీ అధికారాన్ని తమ సొంత రాజకీయాల ప్రయోజనాల కోసం వాడుకుందన్నారు రాష్ట్రంలో హార్టికల్చర్ యూనివర్సిటీ వెంటనే ఏర్పాటు చేయాలన్నారు ఈనెల 21న హైదరాబాద్ లో మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్లో టీజేఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కోదండరాం అధ్యక్షతన జరిగే రాష్ట్రస్థాయి సమావేశానికి కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో టీజేఎస్ జన సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్ బిక్షం కాటేబోయిన గోపి సురేష్ మహేష్ గోపాల్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గీత పనివారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవ తెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్

తెలంగాణ ఉద్యమ చరిత్రను గీత పని వారుల సంఘం క్యాలెండర్ ప్రతిబింబిస్తుందని తెలంగాణ రాష్ట్ర గీత పనివాళ్ళ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బొమ్మగాని శ్రీనివాస్ అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ ధర్మ బిక్షం భవన్ లో క్యాలెండర్ ను ఆవిష్కరించి మాట్లాడారు.ధర్మ బిక్షం గీత కార్మికులతో పాటు, పేద బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను ఏర్పాటుకు కృషి చేశారన్నారు. ,ధర్మాభిక్షం జయంతిని, వర్ధంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రేగట్టి లింగయ్య, సీనియర్ నాయకులు దోరపల్లి శంకర్, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు, రైతు సమన్వయ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మొరగుండ్ల లక్ష్మయ్య, జిల్లా సహాయ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, జిల్లా మైనార్టీ నాయకులు ఎండి పాషా, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపగాని రవి, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షులు బూర సైదులు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలు తల్లిదండ్రులను పోషించాలి

నవతెలంగాణ-మునగాల

వృద్ధాప్యంలో వున్న తల్లిదండ్రులను పోషించిచే బాధ్యతను పిల్లలు తప్ప క పాటించాలని సీనియర్ సిటిజన్ మండల అధ్యక్షులు ఆరె రామ కృష్ణా రెడ్డి అన్నారు.గురువారం నారాయణ గూడెంలో సీనియర్ సిటిజన్ గ్రామ కమిటీ ని ఎన్నుకున్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ పిల్లలు తల్లి దండ్రులను గౌరవించి వారి ఆలనా పా లన చూడాలని కోరారు. అనేక మంది వృద్ధులకు పిల్లల ప్రేమానురాగాలు కరు వైతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. వృద్ధాప్యంలో వున్న తల్లిదండ్రులను పి ల్లలు పట్టించుకోవటం బాదకరమన్నా రు.కని పెంచిన వారిని కంటికి రెప్పలా చూసుకోవాలని సూచించారు. అనంత రం నూతన కమిటీని ఎన్నుకున్నారు. సీనియర్ సిటిజన్ గ్రామ అధ్యక్ష ఉపా ధ్యక్షులు గా పల్లె రామిరెడ్డి, గరిడేపల్లి నరసయ్య,కార్యదర్శి సహాయ కార్యద ర్శిగా కొలుకులపల్లి సంజీవరావు, దాస రి వీరయ్య, కోశాధికారి అన్నెం పెద వీ రా రెడ్డి, ఇసీ మెంబరుగా గోపిరెడ్డి ధన మ్మమరో ఐదుగురు కమిటీ సభ్యులు గా ఎన్నుకున్నారు.

అంగన్వాడీ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పాలకీడు



అంగన్వాడీ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని బత్తలపాలెం గ్రామ సర్పంచ్ భోగాల వీరారెడ్డి అన్నారు. మండలంలోని బత్తల పాలెం గ్రామంలో అంగన్వాడి కేంద్రాలు 1,2 తల్లుల కమిటీ సమావేశం నిర్వహించారు. వాటి పనితీరును, అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు బాధితులకు పిల్లలకు పౌష్టికాహారం గుడ్లు బాలామృతం అందుతున్నాయా? భోజనాలు మంచిగా ప్రభుత్వ మెనూ ప్రకారం పెడుతున్నారా అని తల్లులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలు బాలింతలు పిల్లలు అందుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అదేవిధంగా ఐదు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించి బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉప్పెల్లి బాబు, గ్రామపంచాయతీ కోఆప్షన్ సభ్యులు కందగట్ల భానుమతి, అంగన్వాడీ టీచర్లు దేవరకొండ, జానకమ్మ, సింగిరి కొండ ప్రేమలత, ఆశా వర్కర్లు పిన్నెల్లి జ్యోతి, ఊటుకూరి నాగ సుకన్య, తల్లులు, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.

రూ. 2కిలో బియ్యం ఇచ్చిన ఘనత ఎన్టీఆర్‌దే



సూర్యాపేట



మోతే



కోదాడ

నవతెలంగాణ-సూర్యాపేట

పేద ప్రజల సంక్షేమం కోసం రెండు రూపాయలకె కిలో బియ్యం ఇచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కే దక్కిందని మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా అన్నారు.ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక నల్లాబావి సెంటర్ వద్ద అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ రాజకీయాలలోకి రాకముందు 30 సంవత్సరాల పాటు తెలుగు సినిమా రంగంలో తిరుగులేని కథానాయకుడుగా వెలుగొందారని తెలిపారు.బడుగు బలహీన వర్గాల నాయకులకు పార్టీలో పదవులు ఇచ్చారని, స్థానిక సంస్థలలో బిసి లకు 20శాతం రిజర్వేషన్లు కల్పించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు కౌన్సిలర్ షఫీవుల్లా, గోదాల రంగా రెడ్డి, జానకిరాములు, నేరెళ్ళ మధు, గోపగాని గిరి, కొండగడప సూరయ్య, సలిగంటి శ్రీనివాస్, మునిర్ ఖాన్, దాసరి వెంకన్న, గోవిందాచారి, రామాచారి, రాజేష్, డాక్టర్ హరి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట కలెక్టరేట్ : టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ అభిమాన సంఘం సూర్యాపేట ఆధ్వర్యంలో స్థానిక నల్లాబావి సెంటర్ వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ పెద్దిరెడ్డి రాజా మాట్లాడుతూ ఎన్టీఆర్ రాజకీయాలలోకి రాకముందు 30 సంవత్సరాల పాటు తెలుగు సినిమా రంగంలో తిరుగులేని కథానాయకుడుగా వెలుగొందారన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు కౌన్సిలర్ షఫీవుల్లా, గోదాల రంగా రెడ్డి, జానకిరాములు, నేరెళ్ళ మధు, గోపగాని గిరి, కొండగడప సూరయ్య సలిగంటి శ్రీనివాస్, మునిర్ ఖాన్, దాసరి వెంకన్న, గోవిందాచారి, రామాచారి, రాజేష్, డాక్టర్ హరి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

మోతే : ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలచిన నాయకుడు మాజీ ముఖ్యమంత్రినందమూరి తారక రామారావు అని టీడీపీ మండల అధ్యక్షుడు దోసపాటి రాములు అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు మామిల్లగూడెం, ఇవాళ పురం ,నాగయ్య గూడెం ,అన్నారీ గూడెం గ్రామాల్లో ఎన్టీఆర్ 28వ వర్థంతిని నిర్వహించారు. ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు. అన్నదానాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి ఓరుగంటి ప్రభాకర్ ,గుండునాగేశ్వరరావు, సాతులూరు గురవయ్య, కొండల్, పార్టీ కార్యదర్శి నాగిరెడ్డి వెంకటరెడ్డి ,ఉపాధ్యక్షులు దోసపాటి నాగయ్య , సీనియర్ నాయకులు గురజాల వెంకన్న, రాములు ముత్తయ్య, నరసయ్య పాల్గొన్నారు.

కోదాడరూరల్ : తెలుగుజాతికి గుర్తింపు తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు అన్నారు. గురువారం ఎన్టీఆర్ 28వ వర్థంతి సందర్భంగా పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నంబూరు సూర్యం,రాష్ట్ర కార్యదర్శి భయ్యా నారాయణ, ఉపగండ్ల శ్రీనివాసరావు,సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కోదాటి గురవయ్య,ఉన్నం హనుమంతరావు, వెంకట నరసయ్య,కొండ సోమయ్య, కొల్లు సత్యనారాయణ,షేక్ హబీబ్,కొత్త రాంబాబు,గుళ్లపల్లి రమేష్,ముంద్రా రామారావు, షేక్ బాబాషర్పుద్దీన్,ముత్తవరపు. కోటేశ్వరరావు, నర్రా రమేష్,రామినేని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 28వ వర్ధంతిని టీసీ సెల్ అధ్యక్షుడు బెల్లంకొండ రామ జోగి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్.టి.రామారావు తీసుకువచ్చిన సంస్కరణలను సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎస్కే అలీ గార్లపాటి శ్రీను నేలపట్ల అంజయ్య అంజి రావిరాల లింగయ్య ఎలక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సాయం

నవతెలంగాణ-రాజాపేట



రాజపేట మండల కేంద్రంలోని శీత రుక్కమ్మ మరణించగా స్వాతి చికెన్ సెంటర్ కేదారి గౌడ్ నరేష్ గౌడ్ లు 50 కిలోల బియ్యం కుటుంబానికి అందజేసి పరామర్శించారు. గురువారం వారి వివరాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో మిత్రులు నమిల మహేందర్ గౌడ్, నవీన్, ఉపేందర్, కిష్టయ్య, బాబు, వెంకటేష్, గణేష్, ఉదయ్, భద్రయ్య, రాజు, రమేష్ గౌడ్, నరహరి, ప్రశాంత్ పాల్గొన్నారు.

వార్డెన్ పోస్టు వెంటనే భర్తీ చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు

నవతెలంగాణ -వలిగొండ రూరల్



గురుకుల ఆదర్శపాఠశాలలో ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టును భర్తీ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు డిమాండ్ చేశారు. గురువారం గురుకుల ఆదర్శ పాఠశాలలోని హాస్టల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. విద్యార్థులకు పురుగుల అన్నం వండిపెడుతున్నారన్నారు. పలుమార్లు చెప్పానా బియ్యం మార్చడంలేదన్నారు. బాత్రూంలకు డోర్లు సరిగ్గా లేవన్నారు. వాటర్‌ట్యాపులు పనిచేయడంలేదన్నారు. వెంటనే మండల ,జిల్లా విద్యాధికారులు హాస్టల్ ను సందర్శించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వేములకొండ వంశీ,ఫర్దిన్, మైసొల్ల నరేందర్,జోగు శివమణి,పబ్బు ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

18ఏండ్లు నిండిన వారికి ఓటు హక్కు కల్పించాలి

- కలెక్టర్ హనుమంతు కె జెండగే

నవతెలంగాణ-తుర్కపల్లి



ఈ నెల 1వతేదీనాటికి 18ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని జిల్లా కలెక్టరు హనుమంతు కె జెండగే అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన తుర్కపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి స్పెషల్ సమ్మరీ రివిజన్ లో భాగంగా ఫామ్ 6, 7 దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మార్పులు, చేర్పులకు సంబంధించి ఈనెల 22 వరకు దరఖాస్తుల స్వీకరణ ఉన్నందున క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వే ద్వారా పరిశీలించి నివాసం ఉన్న వారికి ఓటు హక్కు కల్పించాలన్నారు. నివాసం మారిన వారిని ఫారమ్ 8 ద్వారా దరఖాస్తు చేయించాలని తెలిపారు. అలాగే వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గ ఎన్నికలకు సంబంధించి ఓటు నమోదు దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ మండల అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని పరిశీలించి, ఉపాధి హామీ పనులకు సంబంధించిన వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పనులలో ఎలాంటి పెండింగ్ ఉండవద్దని, పనుల రికార్డులు సకాలంలో నమోదు చేసి కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, ఉపాధి హామీ రికార్డులను, రిజిష్టర్లను జాగ్రత్తగా నిర్వహించాలని కార్యాలయాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దేశ్యానాయక్, మండల పంచాయతీ అధికారి బి వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఫిబ్రవరి16న దేశ వ్యాప్త నిరసనలు

- మాటూరు బాలరాజు గౌడ్ రైతు సంఘం రాష్ట్ర సహయ కార్యదర్శి

నవతెలంగాణ-భువనగిరి



కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ కార్మిక,రైతు, కూలీ వ్యతిరేక మతోన్మాద ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 16న జరిగే దేశ వ్యాప్త నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహయ కార్యదర్శి కామ్రేడ్ మాటూరు బాలరాజు గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం భువనగిరిలో రైతు,కార్మిక ,కూలి సంఘాల జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా అమ్ముతూ కార్పొరేట్ కంపెనీ అధిపతులకు కేంద్ర ప్రభుత్వం కట్టబెట్టారని విమర్శించారు. స్వతంత్రానికి పూర్వం నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను రద్దుచేసి పెట్టుబడిదారులకు ఉపయోగపడే నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చారని విమర్శించారు.దేశ రైతాంగానికి నష్టం చేసే నూతన వ్యవసాయ బిల్లులను ప్రజలపై రుద్దే ప్రయత్నం చేశారని కానీ దేశ రైతాంగం అన్ని వర్గాలను కలుపుకొని పోరాడి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పారన్నారు. ఈ నెల22న జిల్లా కేంద్రంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా మాజీ కార్యదర్శి మంగ నరసింహులు, సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి పాండు,కల్లూరి మల్లేశం, రైతు సంఘం నాయకులు బబ్బూరి పోశెట్టి పాల్గొన్నారు.

ఆరు హామీలను వెంటనే అమలు చేయాలి



నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని చీమల కొండూరులో ఆ పార్టీ గ్రామ శాఖ సమావేశం రావుల పోషయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికి నెల రోజులు గడుస్తున్నా ఒకటో రెండో హామీలను అమలు చేసిందని, ముఖ్యంగా రైతాంగానికి ఇవ్వవలసిన రైతు బంధు పథకం ఇప్పటికీ ఊసే లేదన్నారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ ఇస్తామని ప్రకటించి, దానిపై ఎలాంటి ప్రభుత్వ స్పందన లేదన్నారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ మండల కార్యదర్శి వర్గ సభ్యులు పల్లెర్ల అంజయ్య, మాజీ మండల కమిటీ సభ్యులు వడ్డెబోయిన వెంకటేష్, జిల్లా నాయకులు ఇర్లపల్లి ముత్యాలు, శాఖ కార్యదర్శి బోడ ఆంజనేయులు, శాఖ సభ్యులు రావుల కిష్టయ్య మాదాన బల్తరాజు, జిల్లాపెళ్లి నవీన్, బోడ సరితలు పాల్గొన్నారు.

సంక్రాంతి బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా యువజన సంఘం ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. గురువారం .సర్పంచ్ మునగాల ప్రభాకర్ రెడ్డి చేతుల మీదగా బహుమతులు ప్రదానం చేశారు. మొదటి ప్రైస్ కెప్టెన్ బొంగు వెంకటేశం గౌడ్,మన్నే శివానందరెడ్డి, ఉయ్యాల పురంధర్ గౌడ్,కామిడాల మహేందర్ రెడ్డి, మేకల జై సూర్య, బద్దం మహేందర్ గౌడ్,ఉయ్యాల శ్రీకాంత్ గౌడ్,రెండవ ప్రైస్ కెప్టెన్ పిసాటి సత్తిరెడ్డి, మునగాల కరుణాకర్ రెడ్డి,నిమ్మల శ్రీశైలంగౌడ్,మన్నే వెంకటరెడ్డి, కొత్త రాజు యాదవ్, దాచేపల్లి రవి గుప్తా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మునగాల మహిపాల్ రెడ్డి, సామ భూపాల్ రెడ్డి,కొంతం శ్రీనివాస్ రెడ్డి, మునగాల లింగారెడ్డి,బద్దం కృష్ణ గౌడ్, కట్ట సైదులు, కొలను ఆగిరెడ్డి,ఉయ్యాల రాములు, సామ జనార్దన్ రెడ్డి, మునగాల భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

రైతుల సభ్యత్వ రుసుం తగ్గించాలని ధర్నా

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతుల సభ్యత్వ రుసుం తగ్గించాలని, మూతపడ్డ పెట్రోల్ బంక్ ను తిరిగి ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ మండల కమిటీ,రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ సహకార సంఘంలో రైతుల సభ్యత్వ రుసుం ప్రభుత్వ నిబంధన ప్రకారం రూ.311, 811 తీసుకోవాలన్నారు. అదనంగా రైతుల నుండి వసూలు చేసిన రూ.5వేలు, 3వేలు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం పిఎసిఎస్ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సహాయ కార్యదర్శి పొట్ట శంకరయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు కలకొండ సంజీవ, చిలువేరు అంజయ్య రైతు సంఘం కార్యదర్శి పల్లె మల్లారెడ్డి, అధ్యక్షులు నల్లవెల్లి ముత్యాలు, నాయకులు సుర్వి నరసింహ, ఇరుగు దిండ్ల ఇద్దయ్య, భీమనపల్లి గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

20న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు పౌరసన్మానం

నవతెలంగాణ-అడ్డగూడూరు



ఈ నెల 20 న ఆలేరు శాసనసభ్యులు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను యాదాద్రి జిల్లా కురుమ సంఘం ఉపాధ్యక్షులు బండి వెంకన్న ఆధ్వర్యంలో పౌరసన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్టు మండల కురుమ కులస్తులు తెలిపారు.గురువారం మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడారు.ఈ కార్యక్రమం రాయగిరి బసవలింగ గార్డెన్స్‌లో నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కురుమల సంఘం అధ్యక్షులు తుప్పతి కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి బండి ఐలయ్య ,పెద్ద కుర్మా మరాఠి సోమయ్య, సారీ కురుమ ఆసర్ల వీరస్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు మరాఠీ కుమార్ , మరాటి మల్లయ్య, నాగులపల్లి దేవగిరి, కంచి బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఐదవ తరగతి ప్రవేశానికి 20నచివరితేదీ

- ప్రిన్సిపాల్ రూపా

నవతెలంగాణ-అడ్డగూడూరు

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 24-25 విద్యా సంవత్సరానికి ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ గురుకులాల్లో ఐదవ తరగతి ప్రవేశం కోసం ఈనెల 20 చివరి తేదీని ప్రిన్సిపాల్ రూపా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష ఫిబ్రవరి 11 న నిర్వహించి, మెరిట్ ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేస్తారని తెలిపారు. వివరాలకు 180042545678 టోల్‌ఫ్రీ నెంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

రాజాపేట: ప్రభుత్వ గురుకుల పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి 5 వ, తరగతి లో ప్రవేశానికిఈనెల 20వ తేది వరకు దరఖాస్తు చేసుకోవచ్చని రాజపేట గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ నరసింహ చార్యులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్ష ఫిబ్రవరి 11ననిర్వహించనున్నట్టు తెలిపారు. మొదటి స్క్రీనింగ్ టెస్ట్ ఫిబ్రవరి4న నిర్వహించనున్నట్టు తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-బొమ్మలరామారం

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993-94 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గురువారం మండలంలోని మర్యాల గ్రామంలో ఘనంగా నిర్వహించారు.. తమకు విద్యాబుద్ధులు చెప్పిన నాటి గురువులను పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జిట్టాయాదిరెడ్డి, నందేవ్, చంద్రమోహన్, మిత్రులు చంద్రమౌళి, మాధవరెడ్డి, రజినీకుమార్, మధుసూదన్, దామోదర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, పొట్ట ఇస్తరి, సంజీవ, శ్యామల, జయసుద, జ్యోతి, మిత్రులు పాల్గొన్నారు.



ఎస్మా చట్టాన్ని రద్దు చేయాలి

నవతెలంగాణ-రాజపేట



ఆంధ్రప్రదేశ్‌లో సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్స్‌పై ప్రయోగించిన ఎసెన్షియల్ సర్వీసెస్ మెయింటెనెన్స్ యాక్ట్ (ఎస్మా) ను తొలగించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. జనార్ధన్ డిమాండ్ చేశారు. గురువారం రాజాపేట మండలం కేంద్రంలో ఆ సంఘం ఆధ్వర్యంలో, ఆంధ్రాలో అంగన్వాడీ కార్యకర్తలు చేస్తున్న ప్రజాస్వామిక సమ్మెపై జగన్ ప్రభుత్వం ఎస్మాను ప్రయోగించడాన్ని ఖండిస్తూ, నిరసన వ్యక్తం చేస్తూ, అంగన్వాడీ కార్యకర్తల సమ్మెకు సంఘీభావంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన్ మాట్లాడుతూ అప్రజాస్వామ్యంగా సమ్మెపై ఎస్మా ప్రయోగించడం అంటే అంగన్వాడీ కార్యకర్తల ఓపికను, సహనాన్ని పరీక్షించడమేనని ఇది జగన్ ప్రభుత్వ పతనానికి కారణం అవుతుందనిహెచ్చరించారు.ఈ కార్యక్రమంలో, శక్తి హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు బుగ్గ నర్సింహులు,కాకళ్ళ కనకయ్య, యెమ్మ బాలరాజు,గజం కిష్టయ్య, కొజిగ వీరయ్య, బైకని బిక్ష పతి,ఎర్రగోకుల రంజిత్, దోమల పాండు, ఉపేందర్, సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

వాటర్ షెడ్ పనుల పరిశీలన

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



2022 23 ఆర్థిక సంవత్సరంలో(పిఎంకేఎస్వై) పథకం కింద మండలములోని జనగాం మెగా వాటర్ షెడ్ పథకం కింద మండలంలోని పొర్లగడ్డతండా పరిసర ప్రాంతంలోని గోసుకొండ వద్ద రూ.9 లక్షలతో నిర్మించిన నీటి నిల్వ కుంట,వాయిళ్లపల్లి లోని రామస్వామి గుట్ట వద్ద నిర్మించిన రూ.8 లక్షల విలువైన నీటి నిల్వకుంట లను గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి పరిశీలించారు. లబ్ధి పొందే రైతు ల వివరాలు ప్రాజెక్ట్ ఆఫీసర్ ఇనాయక్ అలీ,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి ని అడిగి తెలుసు కున్నారు. అంతకుముందు గుడిమల్కాపురం గ్రామంలో వన నర్సరీని పరిశీలించారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ ఆవుల రాములు, ఎంపీవో నర్సింహా రావు, ఏపీవో ప్రశాంతి, ఈసీ లహరి, టెక్నికల్ అసిస్టెంట్ సైదులు,సర్పంచ్ జక్కర్తి పాపయ్య,ఉపసర్పంచ్ లు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బేగంపేట వాసి దేవి రమేష్‌కు డాక్టరేట్

నవతెలంగాణ-రాజాపేట

రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన దేవీ రమేష్ డాక్టరేట్ పురస్కారం పొందాడు. సామాన్య కుటుంబం నుండి ఎదిగి డాక్టర్ బిరుదు అందుకున్న దేవి రమేష్ కి బేగంపేట గ్రామ సర్పంచి పంబ కర్ణా కరుణాకర్ అభినందనలు తెలిపారు. ఇప్పటివరకు బేగంపేట గ్రామంలో డాక్టరేట్ అందుకున్న వారిలో మూడవ వ్యక్తిగా దేవి రమేష్ నిలిచారు.గతంలో డాక్టర్ బిరుదు అందుకున్న వారిలో మాదిరెడ్డి జంగారెడ్డి, చెక్కిలం నాగరాజులు వున్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం సోమారం గ్రామం నుంచి పుట్టగూడం గ్రామం వైపు అశోక్ లే లాండ్ వాహనంలో పీడీఎస్ బియ్యం బుధవారం సాయంత్రం తరలిస్తుండగా ఎస్ఓటీ పోలీసులు పట్టుకున్నారు. తరలిస్తున్న మూడవత్ హరి, మూడవత్ ఆలియాను అదుపులోకి తీసుకున్నారు. సుమారుగా 49 క్వింటాళ్ల స్వాధీనం చేసుకొని వాహనాన్ని స్టేషన్‌కు తరలించారు. ఎస్సై సుధాకర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వం కార్మిక, మతోన్మాద విధానాలపై దేశవ్యాప్త ఆందోళనలు జయప్రధం చేయాలి

- సిఐటియు నూతన సంవత్సర ఆవిష్కరణ
- సిఐటియు జిల్లా నాయకులు మొరి గాడి రమేష్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, మతోన్మాద విధానాలను నిరసిస్తూ జాతీయ కార్మిక సంఘాలు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త ఆందోళన లు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు మొరిగాడి రమేష్ కార్మికులకు పిలుపునిచ్చారు. ఆలేరు పట్టణంలో గురువారం సిఐటియు సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ను, బజారు అమాలి కార్మికుల తో కలిసివ ఆవిష్కరించారు. బిజెపి ప్రభుత్వం కార్మికుల బ్రతుకులతో ఆటలాడుకుంటుందని అన్నారు. నూతన మోటార్ వెహికల్ చట్టం ద్వారా ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని వారన్నారు. హమాలీ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, బోర్డు ద్వారా కార్మికులకు లబ్ధి పొందే విధంగా నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ సంగీరాజు, సిద్దులు, పుప్పాల నాగయ్య బిక్షపతి, సుధాకర్ ,నరసింహులు , సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షునిగా వెంకటేశ్వర చారి

- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం

నవతెలంగాణ-రామన్నపేట



బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులుగా మండలంలోని మునిపంపుల గ్రామానికి చెందిన పిఎసిఎస్ డైరెక్టర్ కన్నేకంటి వెంకటేశ్వర చారిని నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పివి శ్యాంసుందర్ రావు ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేయగా గురువారం ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం మండల కేంద్రంలో నియామకపు పత్రాలను వెంకటేశ్వర చారి కి అందజేస్తూ ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ సందర్భంగా కన్నేకంటి వెంకటేశ్వర చారి జిల్లా అధ్యక్షులు పీవీ శ్యాంసుందర్ రావు, దాసరి మల్లేశం లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, నకిరేకల్ అసెంబ్లీ కన్వీనర్ మైళ్ళ నరసింహ, కో కన్వీనర్ మడ్డూరి ప్రభాకర్ రావు, ఎస్సి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్ము యాదయ్య, సీనియర్ నాయకులు కట్కూరి బిక్షపతి, సిందం లింగయ్య, కూనూరు సుధాకర్, కడగంచి జంగయ్య, గొరిగే బీరప్ప, కానుకుర్తి అంజయ్య, ఏలూరి రవి, యాదాసు లక్ష్మణ్, సుర్వి హరిబాబు, గురుకు సైదులు, చిన్నపాక స్వామి, అలా అంజయ్య శుభకోటి శశి కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా హృదయ నేత ఎన్టీఆర్

- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ఎన్టీఆర్ ప్రజా హృదయ నేత అని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎన్టీఆర్ 28వ వర్థంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి ఆయన పూలమాలవేసి నివాళులర్పించారు.పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఏర్పుల సుదర్శన్, నాయకులు శ్రీపతి రాంరెడ్డి,ముత్యాల విజయ్ కుమార్, కొలను వేణుగోపాల్ రెడ్డి, నర్రి నరసింహ, పగిళ్ల రవీందర్ రెడ్డి, వలిగొండ మాధవ్, దుబ్బాక స్వామి, మంగ నరసింహ, నల్లబోతు రాజారాం, కొర్ర రాము, పగిళ్ల నరసింహ, గోపరాజు బిక్షం,నల్లవొతు నరసింహ, అందె బజారు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిరూరల్ : మండలంలోని హన్మాపురం గ్రామంలో ఎన్టీఆర్ 28వ వర్థంతి సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షులు ఎర్రబోయిన రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రంగఅంజయ్య గౌడ్, ఏనుగు చిన్న లింగారెడ్డి, సీత బిక్షపతి, గ్రామ శాఖ అధ్యక్షులు ఉత్త నరసింహ ముదిరాజ్ పాల్గొన్నారు.

చౌటుప్పల్‌రూరల్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎదమూరి తారకరామారావు 28వ వర్ధంతిని నందమూరి యువసేన రాష్ట్ర నాయకులు దేప శ్యామ్ సుందర్ ముదిరాజ్ తన నివాసం దండు మల్కాపురంలో గురువారం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని,ఔనత్యాన్ని ప్రపంచమంతా చాటిచెప్పిన మహోన్నతమైన వ్యక్తి స్వర్గీయ ఎన్టీఆర్ అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నందమూరి అభిమానులు మొగిలి రాజు రెడ్డి, నెల్లికంటి శంకరయ్య,సోప్పరి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్‌రూరల్...

భువనగిరి : ఎన్టీఆర్ వర్ధంతిని టీడీపీ పట్టణ పార్టీ అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్ గుప్త అధ్వర్యంలో భువనగిరిలో ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక ఏలిమినేటి మాధవ రెడ్డి ఏరియా ఆసుపత్రి లో నాయకులు,కార్యకర్తలు ఎన్టీఆర్ చిత్రపటం కు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఆసుపత్రిలో రోగులకు పండ్లు ,బ్రెడ్ లను పంపిణీచేశారు. .ఈకార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దూసరి చంద్ర శేఖర్ గౌడ్,పార్లమెంట్ కార్యదర్శి మాటూరి శ్రీనివాస్,పార్లమెంట్ తెలుగు రైతు కార్యదర్శి నాయిని విద్యా సాగర్,మాజీ కౌన్సిలర్ మట్ట రవి ,పట్టణ నాయకులు మాటూరి ఆంజనేయులు,సిరికొండ సైదులు,బర్ల యాది రెడ్డి,మాయ సంజీవ, బండి కృష్ణ,మార్క్,నాగమల్లయ్య, కోటేష్, సాదు గిరి,శ్రీనివాస్ పాల్గొన్నారు.



సంస్థాన్‌నారాయణపురం..

చౌటుప్పల్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో గురువారం ఆ పార్టీ మండల అధ్యక్షులు ఎమ్.డి.హన్నూబాయి ఆధ్వర్యంలో స్వర్గీయ ఎన్టీఆర్ 28వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం హన్నూబాయి మాట్లాడుతూ రాజకీయాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తూ వారికి రాజకీయ చైతన్యం కల్పించిన మహానీయుడు ఎన్టీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిలివేరు నర్సింహ, నల్ల పర్వతాలుయాదవ్, మారగోని అశోక్‌గౌడ్, పాశం రఘుపతి, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, ఎస్‌డి.వహీద్, తడక కోటేశ్వర్, తీగుళ్ల అయిలయ్య, నూనె వెంకటేశం, సుంకరి జంగయ్యగౌడ్, ముత్యాల పాపిరెడ్డి, వర్కాల వెంకటేశం, సిలివేరు రాజు, గుర్రం నర్సింహ, చిర్రగోని బిక్షపతి, తొర్పునూరి శ్రీనివాస్‌గౌడ్, చెరుకు అశోక్‌గౌడ్, గార్లపాటి నర్సింహారెడ్డి, బోదుల శంకరయ్య, గణేశ్, సిలివేరు గాలయ్య, బోదుల దీపక్ పాల్గొన్నారు.

రామన్నపేట : ఎన్టీఆర్ అంటే తెలుగుజాతి ఆత్మగౌరవం అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాపోలు నరసింహ, తెలుగురైతు రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి సత్తిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో నందమూరి తారకరామారావు 28 వ వర్ధంతి సందర్భంగా ఆ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందమూరి తారకరామారావు ఒక యుగపురుషులు అని, తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ నలుమూలల చాటిచెప్పిన మహానుభావుడన్నారు. ఈ కార్యక్రమంలో టి.యస్. యస్.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి గణేష్, తెలుగుయువత మండల అధ్యక్షులు మీర్జా ఫజల్ బేగ్, బి.సి సెల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పున్న వెంకటేశం, రైతు నాయకులు మామిడి పద్మా రెడ్డి, నాయకులు పోచబోయిన నరసింహ, బత్తుల సత్యం, ఉప్పల ప్రభాకర్, ఉప్పల సత్యనారాయణ, దిండిగాళ్ల రాములు, గోసిక చక్రపాణి, గాదె జానీ, సాయని శేఖర్, గంజి వీరయ్య, కొంపల్లి వీరేశం, రాపోలు బలరాములు, నీల నరేష్, నీల హరిబాబు, అయిలయ్య వడ్లకొండ సత్తయ్య, మాండ్రా మల్లేశం, శ్రీ రామ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : నిరుపేద తెలుగు ప్రజల హృదయాలలో నందమూరి తారకరామారావు ఎన్టీఆర్ది సుస్థిర స్థానమని టిడిపి ఆలేరు మండల అధ్యక్షులు మల్రెడ్డి సాంబి రెడ్డి అన్నారు. ఆలేరు పట్టణంలో గురువారం రైల్వే గేట్ వద్ద ఎన్టీఆర్ 28 వ వర్ధంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు రాచర్ల నరసింహులు, భోగ సంతోష్, వడ్డేమాన్ వెంకటేష్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్...

'కిసాన్ మహోత్సవాన్ని విజయవంతం చేయండి'



నవతెలంగాణ-పెద్దవూర

ఈ నెల 20, 21న హైదరాబాద్‌లో జరిగే కిసాన్ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ గ్రామ భారతి రాష్ట్ర అధ్యక్షురాలు సూర్యప్రభ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏరువాక ఫౌండేషన్, గ్రామ భారతి, గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం, పల్లెసృజన, ఇతరత్రా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో కిసాన్ మహోత్సవం స్కూల్ ఆఫ్ అగ్రికల్చరల్ సైంసెస్, దూలపల్లి, మైసమ్మగడ్డా, మల్లారెడ్డి యునివర్సిటీలో ఈనెల 20, 21 తేదీల్లో ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహింహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ రంగంలో విశేష కృషి చేసిన, ఆవిష్కు కనిపెట్టిన వ్యక్తులకు గుర్తింపు, రైతులు ఉత్పత్తి చేసిన కొత్త ఆవిష్కరణల ఎగ్జిబిషన్, ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు మరియు స్టాల్ బుకింగ్ కొరకు గ్రామ భారతి 9440417995, 70757 51969, లను సంప్రదించాలని తెలిపారు.

రైలు నుండి జారీపడి యువతి మృతి



నవతెలంగాణ-బీబీనగర్

నడుస్తున్న రైలు నుండి జారీ పడి యువతి మృతి చెందిన సంఘటన బీబీనగర్ కేంద్రంలో చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బీబీనగర్ నుండి ఘట్కేసర్ వెళ్లే రైల్వే లైన్ పై గుర్తుతెలియని రైలు బండి నుండి కింద పడి సుమారు 25 ఏండ్ల యువతి మృతి చెందింది. మృతి చెందిన మహిళ పింక్ కలర్ లెగ్గిన్, యాష్ కలర్ టాప్ ధరించి ఉంది. అలాగే చెవులకు బంగారు కమ్మలు ఉన్నట్లు గుర్తించారు. ఆచూకీ తెలిసినవారు భువనగిరి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో సంప్రదించగలరని తెలిపారు. వివరాల కొరకు రైల్వే ఎస్సై నల్గొండ మొబైల్ నెంబర్ (8712658595)కు ఫోన్ చేయాలని కోరారు.

విషపు కంపెనీల వెలిమి'గోడు'

12కు పైగా కాలుష్యపు కంపెనీలు
ఎంపీఎల్ కంపెనీ విస్తరణకు ఏర్పాట్లు
ఆపాలంటూ వెలిమినేడు వాసుల ఆందోళన
నేడు ప్రజాభిప్రాయ సేకరణ

నవతెలంగాణ-చిట్యాల

నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంతో పాటు మరో ఐదు గ్రామాలు త్వరలో వల్లకాడు కాబోతున్నాయి. ఇప్పటికే అత్యంత ప్రమాదకరమైన రసాయనాలు ఈ గ్రామాల్లోని భూగర్భ జలాలల్లో ఇంకిపోయి విషతుల్యం అయినాయి. కంపెనీల ఏర్పాటు సందర్భంలో యాజమాన్యాలు చెప్పే నియమాలు ఏర్పాటు అనంతరం యాజమాన్యాలు పాటిస్తున్న దాఖలాలు లేవు. అర్ధరాత్రివేళల్లో విషవాయువులు విడుదల చేయడం, కంపెనీల నుండి వస్తున్న విషపూరిత వ్యర్థాలను బోర్ల ద్వారా భూమిలోకి పంపడం వంటి ఘటనల వల్ల భూగర్భజలాలు కూడా పూర్తిగా కలుషితం అయిపోయాయి. రైతులు బోరువేసే రసాయన జలాలే వస్తున్న దుస్థితి దాపురించింది. పశువులు, మనుషులు తాగేందుకు కలుషితం కాని నీరు కానీ గడ్డికానీ దొరకని పరిస్థితులు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో గ్రామంలో ఎంపీఎల్ కంపెనీ మరోమారు విస్తరణకు పూనుకుంది. దీనిపై నేడు ప్రజాభిప్రాయసేకరణ జరగనుంది. దీనిని గ్రామస్తులంతా మూకుమ్మడిగా వ్యతిరేకిస్తున్నారు.

వెలిమినేడులో ఇప్పటికే 12కి పైగా విషపూరితపు కంపెనీలున్నాయి. అందులో ఒకటి ఎంపీఎల్ స్పాంజ్ ఐరన్ స్టీల్ కంపెనీ. 2006 సంవత్సరంలో ఎంపీఎల్ స్టీల్ ఇండస్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్‌ను 32 ఎకరాల (సర్వే నెంబర్లు - 295, 299, 300) విస్తీర్ణంలో ఏర్పాటు చేశారు. ఈ కంపెనీలో ముఖ్యంగా బొగ్గు, ఇతర కెమికల్స్ అధికంగా వినియోగిస్తారు. దీంతో దుమ్ము, ధూళి రూపంలో పొగ విపరీతంగా వస్తుంటుంది. దీని ఫలితంగా వెలిమినేడుతో పాటు చుట్టు పక్కల ఉన్న బొంగోనిచెర్వు, పేరేపల్లి, పిట్టంపల్లి, ఏపూర్, చిన్నకాపర్తి తదితర గ్రామాల్లోని పొలాలు, తోటలు పూర్తిగా నాశనమయ్యాయి.



పొగతో పాటు కంపెనీల కాలుష్యం వల్ల అక్కడి భూగర్భజలాలు, పర్యావరణం పూర్తిగా దెబ్బతిన్నది. పశువుల మేతకు కూడా గడ్డి ఉపయోగపడని పరిస్థితి వచ్చింది. దీనిపై స్థానికులు గతంలో ఒకసారి కోర్టుకు వెళ్లారు. ఈ పరిశ్రమ వల్ల పర్యావరణం కలుషితం అవుతుందని అధికారుల విచారణలో తేలింది. దీంతో కోర్టు ఆదేశాలానుసారం 5 సంవత్సరాలు కంపెనీని మూసేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ పెద్దలతో యాజమాన్యం మంతనాలు జరిపి కలుషితం కాకుండా నడిపిస్తామని మంతనాలు జరిపింది. ప్రభుత్వాన్ని, కోర్టును తప్పుదోవ పట్టించి చివరకు యాజమాన్యం కంపెనీని రీ ఓపెన్ చేసింది. అధికారుల, నాయకుల అండతో కంపెనీలో ఎలాంటి జాగ్రత్త చర్యలు తీసుకోకుండానే యథావిధిగానే ఉత్పత్తి జరిపారు.

తాత్కాలికంగా మూసి..
అధికారులను మాయజేసి

ప్రజాభిప్రాయ సేకరణ ఉందని చెప్పి కంపెనీలో ఉండే రెండు క్లిమ్స్‌ను గత నెల రోజుల నుండి మూసి వేశారు. ఈ క్లిమ్స్ రన్నింగ్‌లో ఉంటే వాటి నుండి వెలువడే దుమ్ము, ధూళి చుట్టుపక్కల ఉన్న చెట్ల పైన, ఇండ్ల పైన, సమీప గ్రామాల పైన పడి రూపురేఖలు లేకుండా పోయేది. కానీ అధికారులు ప్రజాభిప్రాయసేకరణకు వస్తున్న దృష్ట్యా నెల రోజుల నుండి తాత్కాలికంగా మూసివేసి అధికారులను మాయజేయాలని చూస్తున్నారు. వెలిమినేడులో ప్రస్తుతం ఉన్న కంపెనీలను తొలగించడంతో పాటు, కొత్త కంపెనీలకు ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో అనుమతులు ఇవ్వవద్దని గ్రామస్థులు కోరుతున్నారు.

అధికారుల తప్పుడు రిపోర్టులు

కాలుష్య నియంత్రణ మండలి అధికారులు తప్పుడు రిపోర్టులు ఇస్తున్నారని, వాటిని నమ్మొద్దని వెంటనే కంపెనీ విస్తరణను ఆపాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇప్పటికే గ్రామానికి చెందిన యువకులు, పలు రాజకీయ పార్టీల వారు జిల్లా కలెక్టర్, ఆర్డీవో, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారి, ఎమ్మార్వోకి వినతిపత్రాలు అందజేశారు. ఈ పరిశ్రమ విస్తరణ ఎట్టి పరిస్థితుల్లో జరపవద్దని, కొంత మంది తమ కాంట్రాక్టుల కోసం, స్వలాభం కోసం ఆశపడి ఊర్లను ఆగం చేయవద్దని కోరుతున్నారు. వెలిమినేడును ఇండస్ట్రీయల్ ఏరియాగా చేస్తే తమ బతుకు ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు. ఎంపీఎల్ పరిశ్రమ విస్తరణ జరిగితే రాబోయే 2 ఏండ్లలో దాదాపు 5 ఊర్లు వల్లకాడు కావడం ఖాయమంటున్నారు.

గత ప్రభుత్వంలా చేయొద్దు
పోలగోని శివప్రసాద్, గ్రామ యువకుడు



మా గ్రామంలో ఇప్పటికే అనేక కంపెనీలు ఉండడం వల్ల విపరీతమైన కాలుష్యం వస్తుంది. రాత్రుళ్లు ఇళ్లలో ఉండలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఎంపీఎల్ కంపెనీ విస్తరణను ఆపాలి. లేకుంటే మరో ప్రజా ఉద్యమం తప్పదు. గత ప్రభుత్వం చేసిన తప్పును కాంగ్రెస్ ప్రభుత్వం చేయవద్దు. ప్రజాతిరుగుబాటుకు గురి కావద్దు. మా ఊరును కాపాడుతారన్న నమ్మకం ప్రభుత్వం పై ఉంది. జిల్లా మంత్రులు కూడా జోక్యం చేసుకొని విస్తరణను ఆపడంతో పాటు గ్రామాన్ని కాపాడాలి.



నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మెన్

నవతెలంగాణ-నేరేడుచర్ల

నవ తెలంగాణ 2024 నూతన క్యాలెండర్ ను నేరేడుచర్ల మున్సిపల్ చైర్మెన్ చందమల్ల జయ బాబు గురువారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుదినం జనస్వరం అనే కాన్సెప్ట్ తో ప్రతిరోజు కార్మిక, కర్షక, ఉద్యోగ, నిరుద్యోగ మరియు సాధారణ ప్రజల కష్టనష్టాలు సమస్యలను ఎప్పటికప్పుడు ఏకరువు పెడుతూ ప్రజల పక్షాన నిలబడే పత్రిక నవతెలంగాణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ నీలికొండ వెంకటేశ్వర్లు మునిసిపల్ మేనేజర్ అశోక్ రెడ్డి పిఏసిఎస్ చిల్లేపల్లి చైర్మన్ అనంత్ శ్రీనివాస్ గౌడ్ బీఎస్పీ హుజూర్నగర్ ఇన్చార్జ్ రాపోలు నవీన్ కుమార్, భరత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

20,21 తేదీల్లో ఓటర్ జాబితా సవరణలపై ప్రత్యేక కార్యక్రమం

నవతెలంగాణ-తుంగతుర్తి

జనవరి1 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని, త్వరలో పంచాయతీ, మండల, జిల్లా పరిషత్, పురపాలక తో పాటు లోక్ సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా సవరణ చేపట్టేందుకు అవకాశం కల్పించిందని తాసిల్దార్ యాదగిరి రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 20,21 తేదీలలో సంబంధిత బూత్ లెవల్ అధికారులు పోలింగ్ కేంద్రాలలో అందుబాటులో ఉంటారని తెలిపారు ఓటరు జాబితాలో చిరునామా తదితర సవరణల గురించి మార్పులు చేర్పులకు అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. శనివారం, ఆదివారం రోజులలో ఓటర్ నమోదు పై ప్రత్యేక స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహించనున్నట్లు తెలిపారు.



చెన్నారెడ్డి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం మైలారిగూడెం గ్రామానికి చెందిన అనంతుల చెన్నారెడ్డి ఇటీవల మృతిచెందాడు. మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి గురువారం మైలారిగూడెం గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతుల చెన్నారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మైలారిగూడెం ఉప సర్పంచ్ మారెడ్డి కొండల్ రెడ్డి, బండి ముత్యాలు, కాదూరి వెంకటేష్, గౌడ యాదగిరి, గుండ్లపల్లి శ్రీను, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

వెంకట నర్సింహారెడ్డి సేవలు మరువలేనివి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలం బస్వాపూర్ గ్రామ సర్పంచిగా విశిష్ట సేవలందించిన బెజ్జంకి వెంకట నర్సింహారెడ్డి సేవలు మరువలేనివని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ అన్నారు. గురువారం భువనగిరి మండలం బస్వాపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో మాజీ సర్పంచ్ బెజ్జంకి వెంకట నర్సింహారెడ్డి వర్థంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ 1982 నుండి 1987 వరకు బెజ్జంకి వెంకట నర్సింహారెడ్డి గ్రామానికి సర్పంచిగా సేవలందించి, పాఠశాల నిర్మాణం, వాటర్ ట్యాంక్ నిర్మాణం, ఇల్లు లేని పేదలకు ఇండ్ల నిర్మాణం చేపట్టిన గొప్ప సేవాతత్పరుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల పరిరక్షణ కమిటీ జిల్లా డైరెక్టర్ మచ్చ ఉపేందర్, అంగన్వాడీ కార్యకర్తలు అన్నంపట్ల రేణుక, షాహీనాబేగం, బాగ్యమ్మ, బాలమణి, తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న విద్యార్థులు



నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

నీతి నిజాయితీకి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన బండారు రాకేష్, పగిళ్ల పవన్ లు నిలువుటద్దంగా నిలిచారు. మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన ముత్యాలు రూ.40వేలు బ్యాంకులో డ్రా చేసుకొని తన గ్రామానికి వెళ్తుండగా చౌరస్తాలో పడిపోయాయి.బండారు రాకేష్, పగిళ్ల పవన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకుని ఇంటికి వెళ్తుండగా చౌరస్తాలో రూ.40వేలు దొరికాయి.ఆ డబ్బులను తీసుకొని పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఎస్సై రాఘవేంద్ర కు అప్పగించారు.సీసీ కెమెరాల ఆధారంగా డబ్బులు పోగొట్టుకున్న వ్యక్తిని గుర్తించిన ఎస్సై పిలిపించి పోగొట్టుకున్న డబ్బులు అందజేశారు.డబ్బులు అప్పచెప్పిన ఇద్దరు విద్యార్థులను ఎస్సై తో పాటు పోలీసు సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.వీరిలాగే ప్రతి ఒక్కరు నిజాయితీగా ఉండాలని కోరారు. శాలువాతో సత్కరించారు.

విలన్స్ పాత్రలకు మార్క్స్, లెనిన్ పేర్లు పెట్టడం సరికాదు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-మోతే

గుంటూరు కారం సినిమాలో విలన్స్ పాత్రలకు మార్క్స్, లెనిన్ పేర్లు పెట్టడం సమంజసం కాదని వెంటనే ఆ పేర్లను తొలగించాలని, లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు హెచ్చరించారు. గురువారం మోతే మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి అయినటువంటి కార్ల్ మార్క్స్ మొత్తం ప్రపంచంలోనే దోపిడి వ్యవస్థ పోవాలని, కార్మిక వర్గ రాజ్యం రావాలని సమ సమాజ స్థాపన కోసం తన జీవితాన్ని త్యాగం చేస్తూ మార్క్సిజం ప్రపంచానికి చాటారన్నారు. ప్రపంచ అత్యున్నత మేధావి గా ఉన్న ఆయనను ఈ మధ్యకాలంలో దర్శకుడు త్రివిక్రమ్ మహేష్ బాబు హీరోగా నటించిన సినిమా గుంటూరు కారం సినిమాల్లో విలన్ గా నటించిన జగపతిబాబుకు ఆయన పేరు పెట్టడం దుర్మార్గమైన చర్య అని వెంటనే దర్శకుడు, నటుడు మహేష్ బాబు ప్రజలకు క్షమాపణ చెప్పి ఆ సినిమాల్లో నుండి విలన్ కు పెట్టిన మార్క్స్ పేరును వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి, మండల కమిటీ సభ్యులుగుంట గాని ఏసు, కక్కిరేణి సత్యనారాయణ, గుగులోతు కృష్ణ, చర్లపల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆలేరుటౌన్ : గుంటూరుకారం సినిమాలో విలన్స్‌కు తత్వశాస్త్ర పితామహుడు కారల్ మార్క్స్, రష్యా సోషలిస్టు విప్లవ పితామహుడు లెనిన్ ల పేర్లు పెట్టడాన్ని, మడత కుర్చీ బూతు పాటని తొలగించాలని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కార్యదర్శి బేజాడి కుమార్ డిమాండ్ చేశారు. పట్టణంలో గురువారం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యాలయంలో నిర్వహించిన ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గుంటూరుకారం సినిమా డైరెక్టర్ త్రివిక్రమ్‌కు మతి భ్రమించిందని, శ్రామికవర్గ నేతలు, మార్క్సిస్ట్ మహోపాధ్యాయుల పేర్లుపెట్టి సమాజానికి తప్పుడు సంకేతాలు తీసుకువెళ్లడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, సహాయ కార్యదర్శి చిరబోయిన బాలకృష్ణ, నాయకులు మంగళ్ పెళ్లి శివ, షకీలా వెంకటేష్, మధు ,శివ, రవి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ నామినేషన్‌లో .. కుంభం, బీర్ల

నవతెలంగాణ-భువనగిరిరూరల్

తెలంగాణ అసెంబ్లీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా కాంగ్రెస్ పార్టీ నుండి నామినేషన్ వేసిన బల్మూరి వెంకట్, మహేష్ కుమార్ గౌడ్ లు నామినేషన్ వేయగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖ, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ ఎన్నికలో ప్రభుత్వ విప్ ఐలయ్య

ఆలేరుటౌన్ : ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భం పురస్కరించుకొని ఆలేరు శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య, మధుయాష్కితో కలిసిగురువారం హైదరాబాదులో అసెంబ్లీ వద్ద జరిగిన నామినేషన్ దాఖలు కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న, బొమ్మ మహేష్ కుమార్, బల్మూర్ వెంకట్ లని బలపరుస్తూ నామినేషన్ పత్రాలు ఎన్నికల అధికారికి అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వ విప్పుగా, శాసనసభ్యులుగా, కాంగ్రెస్ పార్టీ పక్షాన అభ్యర్థులకు మద్దతు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర విభజన హామీలను నెరవేర్చడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్ర పునర్విభజన చట్టం 2014లో కేంద్ర ప్రభుత్వం రెండు రాష్ట్రాల అభివృద్ధికి ఇచ్చిన హామీల అమలులో వివక్ష చూపిస్తుందని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు గట్ల రమాశంకర్ విమర్శించారు. ఈనెల 21న హైదరాబాదులో నిర్వహించే రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ గురువారం స్థానిక జిల్లా కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్ర స్థాయి సంస్థలను, ఆస్తులను విభజించడానికి, ఉద్యోగుల పంపిణీకి, నదీజలాల న్యాయమైన వాటా, హార్టి కల్చర్ యునివర్సిటీ, బయ్యారం ఉక్కు కర్మాగారం, ఖాజీపేటలో రైల్వే కోచ్, తదితర హామీలను తెలంగాణకు ఇచ్చిందని పేర్కొన్నారు. ప్రధాని నరెంద్రమోడీ పెండింగ్ ప్రాజెక్ట్ లకు అనుమతులు ఇవ్వకపోగా నదీ జలాలపై తెచ్చిన గెజిట్ తో తెలంగాణ ఎన్నో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. విభజన హామీల సాధన ఉద్యమం తీవ్రం చేయుట లో భాగంగా 21న నిర్వహించే సదస్సును విజయ వంతం చేయాలనికోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పనుకోటి సూర్యనారాయణ, జన సమితి జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్ గౌడ్, నిజంగా సమితి జిల్లా నాయకులు గడ్డ యాకూబ్ రెడ్డి, నరేష్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



నేడు జిల్లాలో కేంద్ర మంత్రి డాక్టర్ మహేంద్రనాథ్ పాండే పర్యటన

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి డాక్టర్ మహేంద్రనాథ్ పాండే నల్గొండ జిల్లాలో ఒక్కరోజు పర్యటన కోసం వస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల పై ప్రచారం కోసం నిర్వహిస్తున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు శుక్రవారం నల్లగొండ జిల్లాకు రానున్నారు. పెద్దవూర మండలం పులిచర్ల లో సాయంత్రం 3 గంటలకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం లో ఆయన పాల్గొంటారు. కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో మాట్లాడతారు. కేంద్ర పథకాలపై ముద్రించిన కరపత్రాలు, పుస్తకాలు విడుదల చేస్తారు.

తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటి చెప్పిన మహానేత

- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐలయ్య యాదవ్

నవతెలంగాణ-చండూర్

తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటి చెప్పిన మహానేత ఎన్టీ రామారావు అని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు.గురువారం చండూరు మండల కేంద్రంలో ఎన్టీఆర్ 28 వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎర్రజల్ల లింగయ్య, పార్లమెంటు పార్టీ నాయకులు మక్కెన అప్పారావు,ఎండి షరీఫ్, నాయకులు గంట అంజయ్య మారగోని పాపయ్య తోకల యాదయ్య, కొలను వేణుగోపాల్ రెడ్డి, కావలి బిక్షం సాయం రాములు, గండూరి మురళి, జేమ్స్ అనిల్ కుమార్, దుబ్బాక, పాల్గొన్నారు.

చిట్యాలటౌన్: పేద ప్రజల సంక్షేమం కోసం కూడు, గూడు, గుడ్డ అనే మూడే మూడు నినాదాలతో తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలల్లో అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ కు దక్కుతుంది అని టీడీపీ గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల వెంకటేశం గౌడ్, ప్రధానకార్యదర్శి సీమ లింగయ్య అన్నారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో టీడీపీ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఎన్టీ రామారావు 18వ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాచకొండ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్: నకిరేకల్ పట్టణంలోని మెయిన్ సెంటర్‌లో ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చీమలగడ్డలోని నిరుపేద వృద్దులకు, చిన్నపిల్లలకు పాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి యాతాకుల అంజయ్య, భువనగిరి పార్లమెంటు కమిటి అధికార ప్రతినిధి నక్కరాంబనేష్ ముదిరాజు, రాష్ట్ర బిసి సెల్ అధ్యక్షుడు దొమ్మాటి సైదులు ,పట్టణ పార్టీ అధ్యక్షుడు పసుపులేటి క్రిష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడు గాదగోని ఏడుకొండలు , రావిరాల నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

రేపాల సత్యనారాయణ భావాలతో పోరాటం

నవతెలంగాణ-నల్గొండటౌన్

రేపాల సత్యనారాయణ సమాజ సేవ కోసం ఎంతో కృషి చేశారన్నారని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు. పెత్తందారి వ్యవస్థ, బానిసత్వం పైన, కమ్యూనిస్టు భావాలతో ఆయన పోరాటం చేశారని అన్నారు. స్వాతంత్ర సమరయోధులు, సాయుధ పోరాట యోధులు రేపాల సత్యనారాయణ సంస్మరణ సభ గురువారం నల్గొండ పట్టణంలోని పోలీస్ ఆడిటోరియంలో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి రేపాల సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ" నకిరేకల్ మండలం మంగలపల్లి గ్రామంలో వ్యవసాయం కుటుంబంలో జన్మించిన రేపాల సత్యనారాయణ అందరికీ ఆదర్శనీయుడని వారి ఆశయ సాధన కోసం కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులను నిషేధించాలని కొరటికల్‌లో భారీ ర్యాలీ

- కొరటికల్‌లో రాజగోపాల్ రెడ్డికి మహిళలు పాలాభిషేకం
- బెల్ట్ షాప్ వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించిన ఎస్సై, పీఏసీస్ చైర్మెన్

నవతెలంగాణ-మునుగోడు

గ్రామాలలో గల్లి గల్లీలో బెల్ట్ షాప్ ఉండడంతో రాత్రి పగలు తేడా లేకుండా యువత మత్తులో ఉండి యువకులు అనారోగ్య పాలవడంతోపాటు రోడ్డు ప్రమాదాలకు గురై అర్ధాంతరంగా యువత కుటుంబాలకు దూరమవుతున్న సంఘటనలు చూసిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చెల్లించి పోయి తమ నియోజకవర్గ పరిధిలో బెల్ట్ షాపుల ను నిషేధించాలని అధికారులకు ఆదేశించడంతో ఎమ్మెల్యే నిర్ణయాన్ని కి గురువారం మండలంలోని కొరటికల్ గ్రామంలో మహిళలు గ్రామంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యేకు పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా మునుగోడు ఎస్సై వెంకటేశ్వర్లు , డిసిసిబి డైరెక్టర్ మునుగోడు పిఎసిఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి ర్యాలీలో పాల్గొని బెల్ట్ షాపుల వల్ల కలిగే నష్టాలను ప్రజలకు వివరించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి గ్రామాలలో బెల్ట్ షాపుల నిషేధం విధించడం వల్ల నియోజవర్గంలో ప్రతి గ్రామంలో ప్రశాంతమైన వాతావరణం నెలకొననుందని అన్నారు. ఎమ్మెల్యే నిర్ణయాన్ని అమలు చేసే విధంగా గ్రామంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు , కొంపెల్లి సర్పంచ్ జాల ఎంకన్న యాదవ్ , కొరటికల్ గ్రామ శాఖ అధ్యక్షులు దండు లింగస్వామి , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నక్క వెంకన్న యాదవ్, సత్తయ్య తదితరులు ఉన్నారు.

భవిత విద్యా కేంద్రాన్ని సందర్శించిన డీఈవో

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలతో పాటు ప్రత్యేక అవసరాలు గల పిల్లల విద్యా కేంద్రాన్ని డిఈఓ బిక్షపతి గురువారం ఆకస్మికంగా సందర్శించారు. రికార్డులను, మధ్యాహ్నం భోజనంను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన జరపాలని ఉపాధ్యాయులకు సూచించారు. డిఈవో వెంట స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం స్లీవమ్మ, ఉపాధ్యాయులు బాదం బిక్షపతి, సుధాకర్ రెడ్డి, విజయలక్ష్మి, ప్రత్యేక శిక్షకులు ఆవుల గీత ఉన్నారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న కామర్స్-1కు అతిథి అధ్యాపక పోస్టులకు ఈనెల 17 నుండి 20 వ తేది లోగా దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ కె చంద్రశేఖర్ తెలిపారు. ఈ నెల 22న ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని తెలియ చేశారు. నెట్, సెట్, పీహెచ్ డీ తో పాటు బోధన లో అనుభవం ఉన్నవారికి ఎంపికలో ప్రాధాన్యత ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులలో ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం పీజీ మార్కులు, ఓసి, బీసీ అభ్యర్థులకు 55 శాతం మార్కులు ఉండాలని పేర్కొన్నారు.

బోడ సునీల్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నకిరేకల్

సామాజిక ఉద్యమకారుడు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, నలగొండ జిల్లా ఇంచార్జీ బోడ సునీల్ మాదిగ జన్మదిన వేడుకలను హైద్రాబాద్ లోని మందకృష్ణ మాదిగ నివాసంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, హైదరాబాద్ జిల్లా నాయకులు డప్పు మల్లికార్జున్ మాదిగ, అజయ్ మాదిగ,ముల్కపురి రాంబాబు గౌడ్, ఆదిత్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ బీఎస్పీ అధ్యక్షునిగా శివ

నవతెలంగాణ-చండూరు

మండలంలోని దోనిపాముల గ్రామానికి చెందిన చిలుకరాజు శివని మునుగోడు నియోజకవర్గ బిఎస్పీ అధ్యక్షుడుగా, జిల్లా అధ్యక్షుడు రాజరావు సమక్షంలో స్థానిక రహదారి బంగ్లాలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చిలుకరాజు శివ మాట్లాడుతూ, రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచనలు సలహాలు పాటిస్తూ ముందుకు వెళ్తానని,నా ఎన్నికకు సహకరించిన నియోజకవర్గ బీఎస్పీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అభ్యున్నతి,ఎదుగుదలకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నెరళ్ల ప్రభుదాస్,అన్నేపాక శంకర్,సామ్రాట్ కిరణ్,గండూరి నాగేంద్ర, యాదగిరి, అనిమల్ల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చౌటుప్పల్



తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు జన్మదిన వేడుకలను గురువారం మున్సిపల్ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్‌పార్టీ నాయకులు, అభిమానులు, ప్రజాప్రతినిధులు, పురపాలక సభ్యులు, సిబ్బంది, కార్మికులు వెన్‌రెడ్డి రాజు జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులకు ఆయన దుస్తులు పంపిణీచేశారు. స్థానిక అమ్మానాన్నా అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డి, వైస్‌ఛైర్మెన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు గోపగోని లక్ష్మణ్‌గౌడ్, కోరగోని లింగస్వామి, బండమీది మల్లేశ్, ఆలె నాగరాజు, బత్తుల రాజ్యలక్ష్మి కొయ్యడ సైదులుగౌడ్, సుల్తాన్ రాజు, కాసర్ల మంజుల, ఉబ్బు వరమ్మవెంకటయ్య, కామిశెట్టి శైలజ, ఎమ్‌డి.బాబాషరీఫ్, నాయకులు దండ అరుణ్‌కుమార్, బొడిగె బాలకృష్ణ, తాడూరి పరమేశ్, ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్, సుర్కంటి వెంకట్‌రెడ్డి, చింతల సాయిలు, కుక్కల నర్సింహా, కానుగుల వెంకటయ్య, ఉడుగు శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

హెచ్ఐవి పరీక్షలు



నవతెలంగాణ-మోతే

హెచ్ఐవి పరీక్షలు మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామంలో గురువారం ఎన్జీవోస్ నిర్వహించారు ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హెచ్ఐవి పరీక్షలు చేయించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సిబ్బంది రేణుక ఎస్ విజయలక్ష్మి రోగులు పాల్గొన్నారు.

క్రికెట్‌పోటీల్లో గెలుపొందిన రేపోనీ జట్టు

నవతెలంగాణ-మద్దిరాల

మండలంలోని రెడ్డిగూడెంలో క్రీ.శే గుండాల లింగయ్య స్మారకార్థం పది రోజులుగా నిర్వహించిన మూడు జిల్లాల స్థాయి క్రికెట్ క్రీడలు గురువారం ముగిశాయి. విజేతగా మహబూబ్ జిల్లా దంతాలపల్లి మండలం రేపోనీ గ్రామ జట్టు విజేతగా నిలిచిందని క్రీడల నిర్వహకులు బరపటి రవీందర్, అజయ్ కిరణ్‌లు తెలిపారు. ద్వితీయ స్థానంలో రెడ్డిగూడెం గ్రామ క్రికెట్‌టీమ్ నిలిచిందని, ప్రథమ బహుమతి రూ.12,016 సీల్డ్, ద్వితీయ బహుమతి రూ.8,016 తో పాటు సీల్డ్ అందించినట్లు తెలిపారు. ఈ బహుమతులను క్రీ.శే గుండాల లింగయ్య కుమారులు గుండాల మహేష్, సుమన్, మరియు సోదరులు గుండాల వెంకన్నలు అందించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు సురేందర్, మనోజ్, సాగర్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

రహస్య శిబిరాల్లో 46 మంది కౌన్సిలర్లు

- జగదీశ్‌రెడ్డి డైరెక్షన్ లో 14 మంది డెన్ లోకి, ఒకరు అమెరికాలో
- కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు సవాల్ గా మారిన అవిశ్వాస కుంపటి

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలో అవిశ్వాసం ఎపిసోడ్ తో కౌన్సిలర్లు రహస్య శిబిరాలకు తరలి వెళ్లారు. ప్రధానంగా స్వపక్షంలోనే విపక్షం నెలకొనడంతో బి.ఆర్.యస్ పార్టీలో ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి తో పాటు కౌన్సిలర్లు, నాయకులలో గుబులు రేకెత్తిస్తుంది. సూర్యాపేట పురపాలక సంఘం చైర్‌పర్సన్,వైస్ చైర్మెన్ లకు స్వపక్షంతోనే వారి పదవులకు ముప్పు వాటిల్లుతుంది.గత 2020 లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి బలం లేకపోయినప్పటికీ ఇండిపెండెంట్ కౌన్సిలర్లతో కలుపుకుని చైర్పర్సన్,వైస్ చైర్మన్ పదవులను స్వాధీనం చేసుకున్న విషయం విదితమే.ఆ తర్వాత చైర్‌పర్సన్ లపై అవిశ్వాసం పెట్టాలంటే నాలుగు సంవత్సరాలు ఆగాల్సిందేనని ప్రభుత్వం నిబంధన విధించగా ఈ నెల 27తో నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకోబోతుంది.ఈ సందర్భంగా పార్టీలోని అసమ్మతి కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానానికి తెరలేపారు.చైర్ పర్సన్ పదవి ఆశిస్తున్నా దిలిప్ రెడ్డి తన భార్య నిఖిల తో పాటు మద్దతు దారులతో ప్రస్తుతానికి హైదరాబాద్ లోని విల్లా లో విహరిస్తున్నారు.కాగా వీరి తో కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్లు ఇటీవలే జాయిన్ అయినట్లు తెలుస్తోంది. ఇదిలావుండగా ఇప్పటి వరకు ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి పై భరోసాతో పట్టణంలోనే ఉన్న 14 మంది కౌన్సిలర్లకు పలు రకాలుగా అవిశ్వాస తీర్మాన మద్దతు కోసం పలువురి దగ్గరి నుండి వత్తిళ్లు రావడం ప్రారంభమైనాయి. ఇందులో ఒక కౌన్సిలర్ కు వైస్ చైర్మెన్ పదవి ఇస్తామని ఆశ పెట్టినట్లు తెలుస్తోంది. అదేవిధంగా మరికొందరిని ప్రలోభాలకు గురి చేస్తున్న సహనంగా ఉంటూ వచ్చారు. కాగా మొరిశెట్టి సుధారాణి అమెరికాలో ఉండగా జగదీశ్ రెడ్డి డైరెక్షన్ లో చైర్ పర్సన్ అన్నపూర్ణ, వైస్ చైర్మెన్ కిషోర్ లతో పాటు మిగిలిన కౌన్సిలర్లు బాషా, భరత్, సుంకరి అరుణ, వల్దాస్ సౌమ్య, బత్తుల జానీ, ఆకుల కవిత లవకుశ, నిమ్మల స్రవంతి, కొండపల్లి భద్రమ్మ,మడిపల్లి విక్రమ్, గండూరి ప్రవళిక ప్రకాష్, షేక్.తాహర్, అంగిరేకుల రాజశ్రీ లను గురువారం రహస్య ప్రాంతానికి తరలించినట్లుగా సమాచారం. దీంతో అవిశ్వాస తీర్మానం ఎపిసోడ్ మరింత గా హీటెక్కిస్తున్నది. దాదాపుగా కౌన్సిలర్లు అందరూ కూడా విహారయాత్రలో ఉండడం ఆసక్తిగా మారింది.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎత్తుగడలను చిత్తు చేయడానికి జగదీశ్ రెడ్డి తనదైన శైలిలో పావులు కదుపుతున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కూడా పుర పీఠాన్ని దక్కించుకోవడానికి తన అధికార బలాన్ని బలగాని ఉపయోగించడానికి సమాయత్తమవుతున్నట్లు తెలుస్తోంది. మరి ఈ క్రమంలో అవిశ్వాస తీర్మానం పై కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీలతో పాటు బీఆర్ఎస్‌లోని కొందరు అసమ్మతి కౌన్సిలర్ల పాచిక నెరవేరుతుందా లేదా వేచి చూడాలి.అదేవిధంగా ఆవిశ్వాసాని జగదీశ్ రెడ్డి ఉరఫ్ వకీల్ సాబ్ ఏ విధంగా ఛేదిస్తారో వేచిచూడాలి.



ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సస్పెన్షన్

- నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్గొండ జిల్లా హాలియా మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, మహిళ ఆధ్యాపకురాలిని లైంగికంగా వేధిస్తున్నాడనే ఆరోపణల పై విచారణ చేపట్టిన బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ అధికారులు కమిషనర్ కు నివేదిక ఇవ్వడంతో ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేస్తూ గురువారం ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ శృతి ఓజా సస్పెన్షన్ ఉత్తర్వులను జారి చేశారు. మహిళా అధ్యాపకురాలి పై లైంగిక వేధింపులకు గురి చేస్తున్నాడని వెంటనే అతనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఇదే విషయాన్ని నవతెలంగాణ పత్రిక గత నవంబర్ 9వ తేదీన "ప్రిన్సిపల్ పై చర్యలు శూన్యమేనా" అనే కథనాన్ని ప్రచురించింది. ఆ వెంటనే ప్రిన్సిపల్ పై విచారణ చేపట్టిన అధికారులు రెండు నెలలు గడిచిన ఏలాంటి చర్యలు తీసుకోకపోవడంతో గురువారం మరో కథనం "ప్రిన్సిపల్ పై చర్యలేవి" కథనాన్ని ప్రచురించింది. నవతెలంగాణ కథనాలకు స్పందించిన ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ శ్రుతి ఓజా స్పందించి ప్రిన్సిపాల్ ను సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



ఎస్ఎఫ్ఐ నిరంతర పోరాట ఫలితమే...

హాలియా ప్రభుత్వం జూనియర్ కళాశాల లో ప్రిన్సిపల్, మహిళ లెక్చరర్ ను లైంగికంగా వేధింపులకు గురి చేస్తున్నాడని తక్షణమే ప్రిన్సిపల్ ను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం చేసిందని, దాని ఫలితంగా ఎట్టకేలకు ఇంటర్ బోర్డు కమిషనర్ స్పందించి ప్రిన్సిపల్ ను సస్పెన్షన్ చేశారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, కంభంపాటి శంకర్ లు పేర్కొన్నారు. మహిళా అధ్యాపకురాలిని వేధిస్తున్న ప్రిన్సిపల్ ను సస్పెన్షన్ చేస్తూ కమిషనర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. విషయంపై వారు నవతెలంగాణ తో మాట్లాడారు.న్యాయం వైపు నిలబడిన కమిషనర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వేధింపులకు గురైన మహిళ ఆధ్యాపకురాలికి న్యాయం జరిగిందని, ఆ న్యాయమే మహిళ ఉద్యోగులకు కొండంత ధైర్యాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. దీంతో ఇతర అన్నిశాఖలలో పనిచేసే మహిళా ఉద్యోగులు ధైర్యంగా తమ ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తారని అన్నారు. ఇంతకాలం ప్రిన్సిపల్ సస్పెండ్ కాకుండా కాపాడిన ఓ జిల్లా అధికారి, ఇంటర్ బోర్డు ఆర్జెడి ల పై కూడా చర్యలు తీసుకోవాలని, ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని కమిషనర్ కు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

మెడకు ఉచ్చు బిగుస్తున్న.. చైనా మాంజా

వినియోదారులకు అవగాహన కల్పించని పర్యావరణ అధికారులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అనేక మందికి నిషేధిత చైనా మాంజాతో మెడకు ఉచ్చు బిగుసుకొని తీవ్ర గాయాలు జరిగిన సంఘటనలు పునరావృతం అవుతూనే ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లో హోంగార్డుకు, పోచంపల్లి పట్టణంలో రంజిత్ కుమార్ కి మెడకు తీవ్ర గాయం కాగా, అదే మండలానికి చెందిన ద్విచక్ర వాహనంపై హెల్మెట్ ధరించి ప్రయాణం చేస్తున్న మరో మహిళ సునీతా రెడ్డి కి స్వల్ప గాయంతో పెను ప్రమాదన్ని తప్పించుకుంది.హైదరాబాదులో కోటేశ్వర్ రెడ్డి లంగర్ హౌస్ కు చెందిన సైనికుడు తీవ్ర గాయాల పాలై చికిత్స పొందుతూ మృత్యువాత పడ్డారు. ఇలాంటి సంఘటనలతో పలుచోట్ల పండగ వేడుకలు చేదు జ్ఞాపకాలు మిగిల్చాయి. అందు కారణం ప్రమాదకరమైన చైనా మాంజ కావడంతో పలు చోట్ల విషాదాన్ని మిగిల్చింది. పర్యావరణ పరిరక్షణ కొరకు నడుంబింజ బిగించాల్సిన అధికారులు మాత్రం మొద్దు నిద్ర పోతున్నారని పర్యావరణ ప్రేమికులు , బాధితులు వాపోతున్నారు. భోగి ,సంక్రాంతి ,కనుమ పండుగల సందర్భంగాయువకులు కేరింతలు కోరుతూ పతంగులు ఎగురవేశారు. పతంగి కార్లు మొదలుకొని దాదాపు 1,000 మీటర్ల వరకు పతంగి ఎగరేసే వారు మాంజాను వాడుతారు. అనంతరం సాధారణ దారం వాడతారు .నిషేధిత చైనా మాంజా లో యువత కేరింతల కొడుతూ పతంగులు ఎగురవేస్తూ, ఇతరులు ఎగురవేస్తున్న పతంగిలను పెంచీలు వేస్తూ అప్ చేస్తారు. ఆకాశంలో గాలులతో ఎగురుతున్న గాలిపటం తెగి పడగానే సంతోషంతో కేరింతలు కొడతారు . దీంతో సంతోషం రెట్టింపు అవుతుంది. తెగిన మాంజ అప్పు అయినా చోటు ఆకాశం నుండి తెగిపడిన మాంజ పక్షులకు రోడ్లపై ప్రయాణిస్తున్న వారికి ప్రమాదకరంగా మారుతుంది. కొన్ని సంవత్సరాలుగా నిషేధిత , ప్రమాదకరమైన చైనా మాంజ కారణంగా కొన్ని కుటుంబాలలో విషాదం నెలకొంటుంది. పర్యావరణ పరిరక్షణకోసం నిషేధించబడిన నిషేధిత చైనా మాంజ తో కారణంగా పర్యావరణానికి ఉపయోగపడే జీవరాశులు, పక్షులు, కోతుల వంటి మూగజీవాలతోపాటు వాహనాలపై ప్రయాణం చేస్తున్న పలువురు ప్రమాదాల బారిన పడుతున్నారు.



అవగాహన కల్పించక పోవడంతోనే ప్రమాదాలు

యువతకు,పిల్లలకు పెద్దలు తల్లిదండ్రులు, పాఠశాల, కళాశాల స్థాయిలో ఉపాధ్యాయులు, అధ్యాపకుల ద్వారా సంబంధిత అధికారులు పండగ ముందరే ప్రత్యేక తరగతులు తీసుకొని అవగాహన కల్పించినట్లయితే ప్రమాదాలకు చోటు ఉండదు. అవగాహన లోపం కారణంగానే మాంజాతో పెను ప్రమాదాలు సంభవిస్తున్నాయి. పర్యావరణ అధికారులు ఇలాంటి సంఘటనలు ప్రమాదాలు పునరావృతం కాకుండా పక్షులకి, మనుషులకి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

భార్య మరణ వార్త తెలిసి భర్త కరెంట్ వైర్లుపట్టుకొని ఆత్మహత్య

నవతెలంగాణ-తిరుమలగిరి

భార్య మరణ వార్త తెలిసి భర్త కరెంట్‌వ వైర్లుపట్టుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మున్సిపల్ కేంద్రంలోని అనంతారం గ్రామంలో ఆలస్యంగా వెలుగు చూసింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...చతీస్‌ఘడ్ రాష్ట్రానికి చెందిన అజిత్ (35) కొన్ని రోజుల క్రితం కూలి పనుల నిమిత్తం తిరుమలగిరికి వచ్చారు. మున్సిపల్‌పరిధిలోని అనంతారం గ్రామంలో డబుల్ బెడ్‌రూమ్ పనులలో దంపతులు ఇద్దరు కూలిపని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇరువురి మధ్య ఘర్షణ జరగడంతో భార్య వారి స్వగ్రామానికి తిరిగి వెళ్లి అక్కడే ఉన్న భావి వద్ద ఆత్మహత్య చేసుకున్నది. ఈ సంఘటన తెలిసిన భర్త డబుల్‌బెడ్ ఇండ్ల వెనక విద్యుత్ ట్రాన్స్ ఫారం దగ్గరికి వెళ్లి వైర్లు పట్టుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. దాదాపు 3 రోజులు క్రితం చనిపోయాడని అంచనా. అక్కడే ఉన్న స్థానికులు వ్యక్తి అజిత్ లేకపోవడంతో తమ స్వగ్రానికి వెళ్లాడేమో అనుకున్నారు. కానీ మూడు రోజుల తర్వాత దుర్వాసన రావడంతో గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు అతని అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.



మా వాడలో మా రాజ్యం ద్వారానే సబ్బండ కులాలకు రాజ్యాధికారం

సీపీయూఎస్ఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దైద వెంకన్న

నవతెలంగాణ-తుంగతుర్తి

మావాడలో మారాజ్యం ద్వారానే సబ్బండ కులాలకు రాజ్యాధికారం సాధించవచ్చని సీపీయుఎస్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి దైద వెంకన్న అన్నారు .గురువారం మండల పరిధిలోని కార్విరాల కొత్తగూడెం గ్రామంలో ఇండియా విప్లవోద్యమా రథసారధి కుల వర్గ పోరాటాల సిద్ధాంత కర్త మారోజు వీరన్న 62 వ జయంతి సభ కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. నిజాం నిరంకుశ పాలక, భూస్వామ్య దోపిడికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాలు పంచుకున్న ఆదర్శ దంపతులు మారోజు రామలింగం,గుండగాని సూరమ్మలకు చిన్న కుమారుడైన మారోజు వీరన్న అని అన్నారు.. ఈ నెల 31న సూర్యాపేటలో జరిగే వీరన్న 62 వ జయంతి సభకు ప్రజలు, ప్రజాస్వామిక వాదులు మేధావులు, విద్యార్థిని, విద్యార్థులు, కార్మికులు, అందరు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కార్యదర్శి మట్టపెల్లి లింగయ్య, మట్టపెల్లి యాదయ్య, రాజబోయిన రాజేష్, దగ్గుల ఐలయ్య,వెంకట్రాములు, ఎర్ర సత్యం, కొండా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

వివేకానంద రామకృష్ణ భావ ప్రచార సమావేశాలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ప్రజాభవంలో ఈనెల 20 , 21వ తేదీల్లో నిర్వహించే రామకృష్ణ వివేకానంద బావ ప్రచార సమావేశాలను జయప్రదం చేయాలని రామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు గజ్జి ప్రభాకర్ అన్నారు దేవులపల్లి సుబ్రహ్మణ్య శర్మ అన్నారు గురువారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ రామకృష్ణ వివేకానంద బావ ప్రచార పరిషత్ వార్షికోత్సవ సందర్భంగా ఈనెల 20 శనివారం ఉదయం విద్యార్థుల సదస్సు సాయంత్రం యువజన సదస్సు 21 తేదీ ఆదివారం ఉదయం ఉపాధ్యాయుల సదస్సు సాయంత్రం తల్లిదండ్రుల సదస్సు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపార స్వామి రామకృష్ణ వివేకానంద బోధలను యువత పాటించాలన్నారుఈ కార్యక్రమంలో విద్యార్థులు యువకులు విద్యావంతులు మేధావులు ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి సభ్యులు ఓరుగంటి నాగేశ్వరరావు కామిశెట్టి రంగయ్య చట్టం శెట్టి అనిల్ కుమార్ నంద్యాల ఉపేందర్రెడ్డి సుందర రాఘవరావు చంద్ర ప్రసాద్ దేవవరం శ్రీధర్ రెడ్డి శివయ్య వంకాయల రామలింగయ్య గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

నవతెలంగాణ-నాంపల్లి

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి కల్పించాలని నాంపల్లి మండలంలోని బండతిమ్మాపురం సర్పంచ్ రేవల్లి సుధాకర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. గురువారం నాంపల్లి మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా నిర్వీర్యమైన సమయంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బలంగా ఉన్న టిఆర్ఎస్ పార్టీని ఎదుర్కొని ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి అత్యధిక మెజారిటీతో ఘన విజయం సాధించి టిఆర్ఎస్ ప్రభుత్వానికి సవాలు విసిరి కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసిన వ్యక్తి రాజగోపాల్ రెడ్డి అని అన్నారు. 2023 సాధారణ ఎన్నికల ప్రచారంలో భాగంగా మునుగోడు నియోజకవర్గంలో బెల్టు షాపులను పూర్తిగా లేకుండ చేస్తానని ఇచ్చిన హామీకి కట్టుబడి ప్రస్తుతం నియోజకవర్గం మొత్తం అన్ని గ్రామాలలో ప్రజల సహకారంతో బెల్టు షాపులు లేకుండా చేసిన ఘనత రాజగోపాల్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. ఎంతో కాలంగా అభివృద్ధిలో వెనకబడేయ్యబడిన మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే, నిరంతరం ప్రజల మంచికోసం, నియోజక అభివృద్ధి కోసం కృషి చేస్తున్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిట్టంపహాడ్ సర్పంచ్ అబ్బనబోయిన చంద్రమౌళి, మారెపాకుల రాములు, సపావట్ జమ్లా నాయక్, తదితరులు పాల్గొన్నారు.




వసుంధర జ్యువెల్లర్స్ వారి ఎగ్జిబిషన్

రెండురోజులు డైమండ్, బంగారు ఆభరణాల అమ్మకం.ఇఎమ్ ఐ సౌకర్యంతో అమ్మకాలు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

హైదరాబాదు జూబ్లిహిల్స్ రోడ్ నంబర్ 45 నందు గల బంగారు, డైమండ్ నగల వ్యాపార సంస్థ వసుంధర జ్యువెల్లర్స్ వారి ఆధ్వర్యంలో సూర్యాపేట గ్రాండ్ బాలాజి హోటల్ నందు ఈ రోజు, రేపు బంగారు నగల అమ్మకాల ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు సంస్థ ఎజిఎమ్ జ్ఞానేశ్వర్ తెలిపారు.గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి వసుంధర జ్యువెల్లర్స్ సంస్థ నాణ్యతగల బంగారు, డైమండ్ నగల అమ్మకాలతో కస్టమర్ ల ఆదరాభిమానాలు పొందుతూ తెలుగు రాష్ట్రాలలో లక్షలాది మందికి నమ్మకమైన వ్యాపార సేవలను అందిస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని సూర్యాపేట జిల్లా మహిళలు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది మహేందర్, ఖాజా పాల్గొన్నారు.



రెండు చేతుల్లేని కోతి బతుకు పోరాటం

- దొరికిన ఆహారాన్ని లాక్కుంటున్న మిగతా కోతులు..

నవతెలంగాణ-రామన్నపేట

ఏ జీవికైనా ఆహార అన్వేషణలో బతుకు పోరాటం తప్పదు. మనుషులకు ఒక రకమైన జీవన పోరాటం ఉంటే మూగజీవుల పోరాటం ఒక మాదిరి ఆటవిక జాతుల్లా ఉంటుంది. దొరికిన ఆహారాన్ని తినేంతవరకు కాపాడుకోవడం కోసం మిగతాజాతి జంతువుల నుండి కాపాడుకోవడం కోసమే కాకుండా, దిట్టంగా బలంగా ఉండే స్వజాతి జంతువుల నుండి కూడా భయం భయంగా బతకాల్సి ఉంటుంది. ప్రస్తుతం కొన్నేళ్లుగా అడవులకు గుట్టలకు పరిమితమైన కోతులు నేడు జనంమధ్యలోకి వచ్చాయి. గ్రామాలలోనే జనంవెంటే జీవిస్తున్నాయి. గుంపులుగా సామూహికంగా సంచరించే కోతులు ఆహార అన్వేషణలో అనేక ప్రమాదాలకు గురవుతున్నాయి. కొన్నింటికి చేతులు, కాళ్లు తెగిపోతుండగా మరికొన్ని గాయాల పాలవుతున్నాయి. ఏ కోతిని పరీక్షగా చూసిన గాయాలపాలై ఉంటున్నాయి. ఆహారం కోసం వాటికవే తీవ్రంగా ఘర్షణ పడుతూ ముక్కు, చెవి, పెదాలు, కళ్ళు, కాళ్లను కొరుక్కుంటున్నాయి. ఒక కోతి సమూహంలోని ఒక కోతి రెండు చేతులను కోల్పోయి కనిపించింది. కొద్ది సమయం దాని జీవన విధానాన్ని పరిశీలించగా అనేక విషయాలు బోధపడ్డాయి. రెండు చేతులను కోల్పోయిన ఆ కోతి 2 వెనక కాళ్లపై మనిషిలాగా నిటారుగా నిలబడి నడవడం, గెంతడం, పరిగెత్తడం అలవాటు చేసుకుంది. సమూహంలోని కోతలు వెంట వెళ్లడం అందులోని బలమైన కోతులతో దూరంగా ఉండి ఆహార అన్వేషణ చేయడం తినడం అలవాటు చేసుకుంది. ఎవరైనా మనుషులు సానుభూతితో, మానవత్వంతో దానికి ఆహారాన్ని అందిస్తే మిగతా కోతులు వెంటపడి దానిని తిననీయకుండా లాక్కెళ్తున్నాయి. మిగతా కోతులను తరిమేసి దానికి ఒంటరిగా ఆహారం అందిస్తే అది భయం భయంగా లేచి లేచి చూస్తూ వంగపడుతూ లేచి చూస్తూ వంగపడుతూ నోటితో ఆహారాన్ని భయం భయంగా తింటూ కనిపించింది. ఆ కోతిది నిత్య జీవన పోరాటమే.

